



# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 06-10-2021 | VIJAYABHANU DAILY ✱ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 22 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## 7 నుంచి 14 వరకు శ్రీవారి బ్రహ్మోత్సవ దర్శనం

- రోజుకు వెయ్యి మంది వెనుకబడిన వర్గాలకు అవకాశం
- 13 జిల్లాల నుంచి ఉచిత బస్సులు
- శ్రీవారి దర్శనానికి కోవిడ్ వ్యాక్సినేషన్ లేదా నెగిటివ్ సర్టిఫికెట్ తప్పనిసరి



తిరుమల: ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల నుంచి సుమారు రోజుకు వెయ్యి మంది చొప్పున వెనుకబడిన వర్గాల భక్తులకు ఈనెల 7 నుంచి 14వ తేదీ వరకు శ్రీవారి బ్రహ్మోత్సవ దర్శనం కల్పించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేసింది. వీరికి తిరుమల శ్రీవారి దర్శనంతో పాటు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనం చేయించ నున్నారు. హిందూ ధర్మ ప్రచారం, మత మార్పిడులను అరికట్టేందుకు రాష్ట్ర దేవదాయ శాఖ ద్వారా సమరసత సేవా ఫౌండేషన్ సహకారంతో మొదటి విడతలో రూ.25 కోట్లతో 13 జిల్లాల్లో 502 ఆలయాలను టీటీడీ నిర్మించిన విషయం తెలిసిందే.

ఆయా ప్రాంతాల నుంచి బ్రహ్మోత్సవాల సమయంలో వెనుకబడిన వర్గాల భక్తులను ఆహ్వానించి శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. ఒక్కో జిల్లా నుంచి 10 బస్సులు ఏర్పాటు చేసి భక్తులను ఉచితంగా తిరుమలకు తీసుకురాను న్నారు. తూర్పుగోదావరి, విశాఖ జిల్లాల్లో ఏజెన్సీ ప్రాంతాలు ఎక్కువగా ఉండడంతో 20 బస్సులు ఏర్పాటు చేశారు. ఒక్కో బస్సులో ఇద్దరు సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు ఉంటారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు మార్గం

తరువాయి 2లో..

# మహిళలు, కిశోర బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతే ధ్యేయం

## 'స్వేచ్ఛ' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం జగన్

తాడేపల్లి: మహిళలు, కిశోర బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతే ధ్యేయంగా రూపొందించిన 'స్వేచ్ఛ' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. మహిళలు, బాలికలు ఆరోగ్యం, పరిశుభ్రతే 'స్వేచ్ఛ' కార్యకమ్ర లక్ష్యమని తెలిపారు. రుతుక్రమ సమస్యలతో చదువులు ఆగిపోతున్నా యని, 7 నుంచి 12వ తరగతి విద్యార్థినులకు ఉచితంగా శానిటరీ న్యాప్‌కిన్లు అందజేస్తామని తెలిపారు. 10లక్షల మంది కిశోర బాలికలకు ఉచితంగా న్యాపికిన్లు పంపిణీ చేస్తామని సీఎం జగన్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 10, 388 స్కూళ్లు, కాలేజీల్లో శానిటరీ న్యాప్‌కిన్లు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రతి నెల జేసీ (ఆసరా) ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరగాలని పేర్కొన్నారు. మహిళా టీచర్లు, ఏఎన్ఎంలు బాలికలకు అవగాహన కల్పించాలని, 'స్వేచ్ఛ' పథకం అమలుపై నోడల్ అధికారిగా మహిళా టీచర్‌ను నియమించామని తెలిపారు. దిశ యాప్, దిశ చట్టం గురించి

తరువాయి 2లో..





చంద్రబాబు ఆరోపణలపై న్యాయపరంగా

## చర్యలు తీసుకుంటాం

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



అమరావతి: తెదేపా నేతలు డ్రగ్స్ ఇష్యూని ఆంధ్రప్రదేశ్‌కు అంటగట్టాలని చూస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. తాడేపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎక్కడ ఏది జరిగినా ప్రభుత్వంపై బురద చల్లాలని చంద్రబాబు చూస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడో గుజరాత్‌లోని ముంద్రాపోర్టులో డ్రగ్స్ దొరికితే ఏపీకి ఏం సంబంధముందని ప్రశ్నించారు. టీడీపీ వాళ్లు డ్రగ్స్ బిజినెస్‌లోకి దిగారేమోనన్న అనుమానం కలుగుతోందని

తరువాయి 2లో..

## ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో నోబెల్ వీరికే..




స్టాక్‌హోం: ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో ముగ్గురిని నోబెల్ వరించింది. శాస్త్రవేత్తలు సుకురో మనాబో, క్లాస్ హాసిల్‌మన్, జార్జియో పారిసీలను ఈ ఏడాది నోబెల్ బహుమతికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ మంగళవారం ప్రకటిం చింది. సంక్లిష్టమైన భౌతిక వ్యవస్థలపై విశ్లేషణలకుగానూ వీరికి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందిస్తున్నట్లు అకాడమీ తెలిపింది. అయితే ఇందులో జార్జియో పారిసీకి సగం పురస్కారాన్ని ఇవ్వగా.. మిగతా సగాన్ని సుకురో మనాబో, క్లాస్ హాసిల్‌మన్ పంచుకోనున్నారు. భూ పర్యావరణ భౌతిక నమూనా, వైవిధ్యాలను లెక్కించడం, గ్లోబల్ వార్మింగ్‌ను అంచనా వేయడంలో చేసిన కృషికి గానూ అమెరికాకు చెందిన సుకురో మనాబో, జర్మనీకి చెందిన హాసిల్‌మన్‌లకు సంయుక్తంగా నోబెల్ బహుమతి ప్రకటించారు.

పరమాణువుల నుంచి గ్రహాల స్థితి గతులు, వలయాల వరకు భౌతిక వ్యవస్థల్లో హెచ్చుతగ్గులు, వాటి పరస్పర చర్యలను కనుగొన్నందుకు గానూ ఇటలీకి చెందిన జార్జియో పారిసీకి ఈ పురస్కారాన్ని అంది స్తున్నట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ వెల్లడించింది.

## ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 671 కేసులు.. 11 మరణాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో 41,523 పరీక్షలు నిర్వహించగా.. 671 కేసులు నిర్ధారణ అయ్యాయి. తాజా కేసులతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రంలో 20,53,863 మంది వైరస్ బారినపడినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించింది.

గడిచిన 24 గంటల వ్యవధిలో కొవిడ్ వల్ల 11 మంది బాధితులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా మృతుల సంఖ్య 14,219కి చేరింది. 24 గంటల వ్యవధిలో 1,272 మంది బాధితులు కోలుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా కోలుకున్న వారి సంఖ్య 20,30,503కి చేరినట్లు వైద్యారోగ్య శాఖ తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో 9,141 యాక్టివ్ కేసులున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2,85,17,990 నమూనాలను ఆరోగ్య శాఖ పరీక్షించింది.




# సాంకేతికను రైతుల వద్దకు తీసుకువెళ్లాలి

- జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లికార్జున



విశాఖపట్నం : ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా వ్యవసాయ, అనుబంధ శాఖలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని రైతులు అందుకునేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.మల్లికార్జున ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన వ్యవసాయ, పశు సంవర్ధక, ఉద్యానవన, మత్స్యశాఖలకు సంబంధించిన ప్రగతిని ఆయన సమీక్షించారు. గులాబ్ తుఫాను పంట నష్టాలను రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు. ఇప్పటి వరకు నమోదు చేసిన పంట విస్తీర్ణం సాధారణ విస్తీర్ణం లో 86% ఉన్నందున రికన్సిల్ చేసుకోవాలని సూచించారు. ముందుగా ఈ క్రాప్ పూర్తయితేనే పంట నష్టం, బీమా, రైతు భరోసా మొదలైనవన్నీ రైతులు పొందగలరని చెప్పారు. ఎరువులు, పురుగు మందులు రైతులకు అందుబాటులో ఉంచాలని, రైతు శిక్షణలు పెంచాలని క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది పనితనం మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. రైతులకు మేలు చేసే కొత్త వంగడాలను గూర్చి అవగాహన కల్పించి ఉద్యానవన పంటలను మరింత అభివృద్ధి చేయాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ కు గల అవకాశాలను పరిశీలించాలన్నారు.

పట్టు పరిశ్రమ గిరిజన రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గిరిజన రైతులకు లోతైన సంపూర్ణమైన అవగాహన కలిగించాలని ఆదేశించారు. ఎక్కువగా క్షేత్ర పర్యటనలు చేయాలని పాడి పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్ళ మొదలైన వాటికి తెగులు రాకుండా ముందుగా వ్యాక్సినేషన్, అవసరమైన జాగ్రత్తల గూర్చి తెలియజేయాలని పశుసంవర్ధక శాఖను ఆదేశించారు. జిల్లాలో మత్స్య పరిశ్రమ గురించి సమీక్షిస్తూ కేజ్ కల్చర్ ను మరింత అభివృద్ధి చేయాలన్నారు హేచరీలలో ఉత్ప్రేరకాలను వాడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎమ్. వేణుగోపాల రెడ్డి, వ్యవసాయ శాఖ జె.డి. లీలావతి, పశుసంవర్ధక శాఖ జె.డి. రామకృష్ణ, మత్స్య శాఖ జే.డీ. లక్ష్మణరావు ఉద్యానవన శాఖ డి.డి. పట్టు పరిశ్రమ శాఖ జె.డి. తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అభివృద్ధికి కృషి చేస్తా

## - హీరో సుమన్



మధురవాడ : తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రముఖ సినీ హీరో సుమన్ హామీ ఇచ్చారు. ఈ మేరకు విశాఖ వచ్చిన సుమన్ ను వైజాగ్ అమెచ్యూర్ తైక్వాండో సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అమెచ్యూర్ తైక్వాండో సంఘం ఉపాధ్యక్షులు బి ఆనందరావు రాష్ట్రంలోతైక్వాండో శిక్షణ కేంద్రాలు , తైక్వాండో అభివృద్ధి గురించి సుమన్ కు వివరించారు. తమ రాష్ట్ర సంఘం లోకి రావలసినదిగా అభ్యర్థించడంతో సుమన్ అంగీకరించారు. ఈ సందర్భంగా సినీ హీరో సుమన్ మాట్లాడుతూ భవిష్యత్తులో అమెచ్యూర్ తైక్వాండో సంఘం చేపట్టే కార్యక్రమాలలో తాను తప్పక పాల్గొంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అమెచ్యూర్ తైక్వాండో సంఘ సభ్యులు బి జగదీష్, ఏ పవన్ కుమార్, రాజేష్ తో పాటు సుమన్ అభిమాన సంఘం ప్రతినిధులు అంగర రాము , కుంగ్ ఫు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ దేవరాయ విగ్రహం తొలగిస్తే సహించేది లేదు

## - గాజువాక కాపు నేతలు



గాజువాక: వంద అడుగుల రోడ్డులో శ్రీకృష్ణ దేవరాయుల విగ్రహం తొలగింపు జరుగుతున్నట్లు మంగళవారం పుకారు రావడంతో విషయం తెలుసుకున్న కాపు శ్రేణులు గాజువాక 100అడుగులు రోడ్డు శ్రీ కృష్ణదేవరాయ వద్దకు చేరుకున్న కాపు సామాజిక వర్గం నాయకులు అటువంటిదేమైనా జరిగితే దానికి కారకులైన వారు కాపు సామజిక వర్గం ఆగ్రహానికి గురుకావలిసివస్తుందని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య ఆద్వర్యంలో 100అడుగుల జంక్షన్ వద్ద నున్న శ్రీ కృష్ణ దేవరాయలు విగ్రహం వద్దకు పదుల సంఖ్యలలో చేరుకున్న కాపు సామాజిక వర్గం నాయకులు మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రిగా ఉన్న బొత్స సత్యనారాయణ హయంలో నెలకొల్పిన శ్రీకృష్ణ దేవరాయుల విగ్రహంకి అన్ని అనుమతులు ఉన్నాయని, ఎవరో కావాలనే తొలగిస్తున్నట్లు పుకార్లు పుట్టిస్తున్నారని అంటు మాజీ ఎమ్మెల్యే చింతలపూడి మండిపడ్డారు.

విరుద్ధంగా ప్రవర్తించి శ్రీకృష్ణ దేవారాయుల విగ్రహం తొలగిస్తే గాజువాక కాపులు సహించరని హెచ్చరించారు. కాపు సామాజిక వర్గం జోలికి వస్తే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు రాజాన రామారావు, గందం శ్రీనివాస్ రావు , నాయకులు జెర్రిపోతున ముత్యాలు, కరణం కనకా రావు తదితర కాపు శ్రేణులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రంగస్థల పౌరాణిక ఏకపాత్రాభినయ పోటీలు



మధురవాడ : మధురవాడ పౌరాణిక రంగస్థల కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహా విశాఖ 6 వ వార్డ్ పరిధి శిల్పారామం జాతరలో పౌరాణిక ఏకపాత్రాభినయం పోటీలు మాతృశ్రీ కన్స్ట్రక్షన్స్ సౌజన్యంతో మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు. మొదటిరోజు కృష్ణుడి వేషధారణలో ఉప్పాడ అప్పారావు అభినయం అందరినీ ఆకట్టుకుంది. పౌరాణిక ఏకపాత్రాభినయ పోటీలు ఆర్గనైజర్ సాంబశివరావు పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించారు.

## సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో

# తక్షణ ప్రవేశాలకు నోటిఫికేషన్

మధురవాడ : మహా విశాఖ 6 వార్డు పరిధి కొమ్మాది లో గల ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఎస్సీ కేటగిరి లో 5 తరగతి నుంచి 9తరగతి వరకు 2021-22 విద్యా సంవత్సరానికి గాను మిగిలి ఉన్న ఖాళీలను భర్తీ చేయుటకు ఈనెల 8వ తారీఖున స్పాట్ అడ్మిషన్లు జరగనున్నాయని అర్హతలున్న విద్యార్థునులు ఒరిజినల్ సర్టిఫికేట్లతోపాటు 8 పాస్ పోర్ట్ ఫోటోలు, తల్లిదండ్రులతో కలిగిన గ్రూప్ ఫోటో,ఆధార్ కార్డు రేషన్ కార్డ్ తదితర వాటితో హాజరుకావాలని మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ వి రమణ తెలిపారు, ఖాళీలు వివరాలు ఈ విధంగా ఉన్నాయి 5తరగతి-45,6తరగతి-35, 7తరగతి-37, 8తరగతి-23, 9తరగతి-17

# 'మన ఆరోగ్యం మన చేతుల్లోనే' వీధి నాటకం ప్రదర్శన



విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో "మన ఆరోగ్యం మన చేతుల్లోనే" అనే వీధి నాటకం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. మంగళవారం 2వ జోన్, ఏడవ వార్డు పరిధిలో దోభీ కాలనీ, వాంబే కాలనీ, ఎనిమిదవ వార్డు పరిధిలో సాగర్ నగర్, సుభాష్ నగర్ లో "రసజ్ఞ సాంస్కృతిక సేవా సమితి" కళాకారులు ఈ నాటకాన్ని ప్రదర్శించారు. ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే దోమలు చూడడానికి చిన్నవిగా ఉన్నా అవి తెచ్చిపెట్టే బాధలు అన్నీ ఇన్నీ కావని, సీజనల్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా లాంటి ప్రాణాంతక వ్యాధులు

వ్యాపించి ప్రజల్ని ఆసుపత్రి పాలు చేస్తాయని, సరైన అవగాహన లేని కారణంగా దోమల తీవ్రత పెరుగుతుందని, ఎడీస్ దోమలవలన డెంగ్యూ వైరస్ మనుషులకు వ్యాప్తిస్తుందని, పరిసరాలు శుభ్రంతో పాటు నీరు ఎక్కువ కాలం నిల్వ ఉన్నందున దోమలు ఆ ప్రాంతంలో గుడ్డు పెట్టి వాటి సంతతి పెంచుకుంటాయని, దోమ కాటుకు మందు లేదు నివారణే మార్గమని, మన అఆరోగ్యం, మన పిల్లల ఆరోగ్యం మన చేతులలోనే ఉందని వీధినాటకం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ వీధీ నాటకంలో "రసజ్ఞ సాంస్కృతిక సేవా సమితి" కళాకారులు రచయిత దండు నాగేశ్వరరావు, దర్శకుడు డాక్టర్ వేమలి త్రినాధ రావు, సభ్యులు హేమ వెంకతెస్వరి, గోపి నాయుడు, రమణ, మహీంద్ర, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ చైతన్య ర్యాలీలో గీతం విద్యార్థులు



సాగర్‌నగర్ : విశాఖ జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవల సాదికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఆజాదికా అమృత మహత్సవ్ న్యాయ చైతన్య నడకను గీతం న్యాయ కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నవంబర్ 14వ తేది వరకు కొనసాగే ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ,హరిహరనాథ్ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు న్యాయ సేవలపై అవగాహన కల్పించడం, ఉచితంగా అందరికి అందే ఉచిత న్యాయ సేవల వివరాలను సమాజంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తెలియజేయమని తెలిపారు.

గ్రామాలలో ఉన్న న్యాయసంఘటిత సమస్యలను పరిష్కరించి ప్రజల మద్య స్నేహ, సామరస్య భావన పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని గీతం విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల అధ్యాపకులు డాక్టర్ చింతల లక్ష్మణరావు, ఎన్.అప్పల రాజు పాల్గొన్నారు.

# మాట తప్పని.... మడం తిప్పని ముఖ్యమంత్రి వైయస్ జగన్



ములగాడ : ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం అన్ని నెరవేర్చుతూ ప్రజా రంజక పాలన కొనసాగిస్తూ మాట తప్పని, మడం తిప్పని ముఖ్యమంత్రిగా వై ఎస్ జగన్మోహన్ రెడ్డి మంచి పేరు తెచ్చారని 59వ వార్డ్ వైకాపా అధ్యక్షులు పుర్రి సురేష్ యాదవ్ అన్నారు. మంగళవారం కొత్త నక్కవానిపాలెం గ్రామములో ద్వాక్ర పొదుపు సంఘాలు అధ్వర్యంలో సి ఓ మహాదేవి ఆర్ పి లు పద్మ, రమణి పర్యవేక్షణ లో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వార్డ్ కార్పొరేటర్ పుర్రె పూర్ణ శ్రీ భర్త వార్డ్ వైకాపా అధ్యక్షులు పుర్రె శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైయస్ఆర్ అసరా స్కీం కి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వడ్డీ తో సహా రుణమాఫీ చేసారన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి మనకు రావటం మన అదృష్టమని, కరోనా కష్ట కాలంలో ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, రాజు, ధర్మ రెడ్డి శ్రీను అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## 7 నుంచి 14 వరకు

# శ్రీవారి బ్రహ్మోత్సవ దర్శనం

మధ్యలో ఆహార పానీయాలు అందించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేపట్టింది.

**దర్శన టికెట్లు ఉంటేనే అనుమతి**

దర్శన టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే తిరుమలకు అనుమతిస్తామని టీటీడీ స్పష్టం చేసింది. కోవిడ్ వ్యాప్తి నివారణలో భాగంగా భక్తులు, ఉద్యోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ గానీ, దర్శనానికి 72 గంటల ముందు చేయించుకున్న ఆర్‌టీపీసీఆర్ పరీక్ష నెగిటివ్ రిపోర్టు గానీ తప్పనిసరిగా తీసుకురావాలని సోమవారం టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. పలువురు భక్తులు దర్శన టికెట్లు లేకుండా స్వామివారి దర్శనార్థం వస్తుండడంతో అలిపిరి చెక్ పాయింట్ వద్ద తనిఖీ చేసి వెనక్కు పంపుతున్నామని తెలిపింది.

ఇతర ఆలయాల్లోనూ టీటీడీ విధానాలు!

9 కమిటీలతో అధ్యయనం

భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు టీటీడీలో అమలు చేస్తున్న విధానాలను.. దేవదాయ శాఖ పరిధిలోని ఇతర ఆలయాల్లోనూ అమలు చేసేందుకు కసరత్తు జరుగుతోంది. సీఎం జగన్ అధ్యక్షతన వారం కిందట జరిగిన సమీక్షలో తీసుకున్న నిర్ణయాల మేరకు దేవదాయ శాఖ చర్యలు మొదలుపెట్టింది.

ఆన్‌లైన్‌లో పూజ టికెట్ల జారీ, బంగారు ఆభరణాల డిజిటలైజేషన్, నిర్వహణ, ఆలయ భద్రత, అవసరమైన సామగ్రిని పారదర్శకంగా కొనుగోలు చేయడం తదితర అంశాలపై దేవదాయ శాఖలో పనిచేసే కీలక అధికారులతో 9 కమిటీలను ఏర్పాటు చేస్తూ దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీమోహన్ సోమవారం ఉత్తర్వులిచ్చారు. ఆయా కమిటీల్లోని సభ్యులు 2 విడతల్లో తిరుమల ఆలయాన్ని సందర్శించి.. టీటీడీలో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేయాలని ఉత్తర్వుల్లో సూచించారు. ఈ నెల 5-9 తేదీల మధ్య 4 బృందాలు, 18-22 తేదీల మధ్య 5 బృందాలు తిరుమల సందర్శనకు వెళ్లాలని ఆదేశించారు.

# మహిళలు, కిశోర బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతే ధ్యేయం

వివరించాలని అన్నారు. మహిళా సాధికారతలో ఏపీ మొదటి స్థానంలో ఉందని సీఎం జగన్ తెలిపారు. వైఎస్సార్ చేయూత స్టోర్లలో శానిటరీ న్యాప్‌కిన్లు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. చరిత్రను మార్చే శక్తి మహిళలకే ఉందని గట్టిగా నమ్మిన ప్రభుత్వం తమదని సీఎం జగన్ తెలిపారు. విద్యార్థినుల ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు చదువులకు దూరం కాకుండా చూడటమే లక్ష్యంగా స్వేచ్ఛ కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు వైఎస్సార్ చేయూత స్టోర్లలో నాణ్యమైన న్యాప్‌కిన్స్ తక్కువ ధరకు విక్రయించేలా చర్యలు చేపట్టింది.

యూనిసెఫ్, వాష్, పీ అండ్ జీ తదితర సంస్థలతో కలసి అవగాహన తరగతులు నిర్వహించి రుతుక్రమంపై అపోహలు తొలగించనున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది మార్చి 8న స్వేచ్ఛ కార్యక్రమాన్ని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలను మహిళా, శిశు సంక్షేమశాఖ పరిధిలోకి తెచ్చింది. ప్రతి రెండు నెలలకు ఒకసారి స్కూళ్లు, కాలేజీలలో న్యాప్‌కిన్స్ పంపిణీకి చర్యలు చేపట్టింది.

## చంద్రబాబు ఆరోపణలపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటాం

సజ్జల ఆరోపించారు. వైకాపా అధికారంలోకి వచ్చాక 2.5లక్షల కిలోల గంజాయి పట్టుకున్నామని వివరించారు. "ఆధారాలు లేకుండా వైకాపా నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. డ్రగ్స్ అంశంపై సీబీఐ, డీఆర్ఐ విచారణ జరపాలి. పాండోరా పత్రాల్లో జగన్ పేరు ఉండొచ్చన్న వ్యాఖ్యలు దారుణం. చంద్రబాబు ఆరోపణలపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటాం" అని సజ్జల అన్నారు.

# ట్రాఫిక్, ప్రమాదాలు నివారణ అందరి బాధ్యత

## జిల్లా ఎస్పీ అమిత్ బర్ధార్

శ్రీకాకుళం : ట్రాఫిక్, ప్రమాదాలు నివారణ అందరి బాధ్యతని జిల్లా ఎస్పీ అమిత్ బర్ధార్ పిలుపు నిచ్చారు. ట్రాఫిక్ రెగ్యులరైజేషన్ ( మన శ్రీకాకుళం - మన బాధ్యత) పై జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, ఆటో డ్రైవర్లు, ఫుట్ పాత్ పై వ్యాపారం చేసే వారు, తదితరులతో సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం లేకుండా అందరూ సహకరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలకు కారణమైన వారిని గుర్తించి వారి లైసెన్సులు రద్దు గూర్చి రవాణా శాఖ అధికారులతో మాట్లాడుతున్నట్లు వివరించారు. రోడ్డు ప్రమాదాలు ఆగస్టు నెలలో 103 జరగగా, 37 మరణాలు సంభవించినట్లు చెప్పారు. ఈ ప్రమాదాలు పోస్టు కోవిడ్ సమయంలో జరిగినట్లు వివరించారు. సెప్టెంబర్ లో 55 ప్రమాదాలు జరగగా 16 మరణాలు జరిగాయన్నారు. ఆటో డ్రైవర్లు, వీద వ్యాపారులు, ట్యాక్సీలు, ప్రైవేటు బస్సులు, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా, ప్రమాదాలు జరుగకుండా గమనించి అందరు బాధ్యతతో ఉండాలని వివరించారు. పాత బస్టాండ్ వద్ద ఆటో స్టాండ్ ఉన్నప్పటికీ ఫైర్ ఆఫీసు దగ్గర ఆటోలు నిలుపుతున్నారని చెప్పారు. వీది వ్యాపారులు టర్నింగ్ లు దగ్గర బడ్డీలు పెడుతున్నారని ఆ షాపు వద్ద పార్కింగ్ చేసి కొనుగోలుకు బడ్డీకి వెళుతున్నారని చెప్పారు. దీని వలన ట్రాఫిక్ నిలిచి పోయి, ప్రమాదాలు జరుతున్నాయని వివరించారు. కొన్ని స్థలాల్లో బాగానే ఉంటుందని, కొన్ని స్థలాల్లో సమస్య ఉంటుందని చెప్పారు. ఆటో స్టాండ్ అని, బైక్ ల స్టాండ్ అని బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. వీద వ్యాపారుల నుండి సమస్య లేకుండా మున్సిపాలిటీ అధికారులు చూసుకుంటారని, ప్రమాదాలు చేసే వారి లైసెన్సులు రద్దుకు రవాణా శాఖ అధికారులు చూసుకుంటారని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు మాట్లాడుతూ మన వలన వేరొకరు ఇబ్బందులు పడకూడదని, ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలన్నారు. మీ జీవనోపాధికి ఆటంకం లేకుండా అధికారులు సహాయ సహకారాలు అందిస్తారని చెప్పారు. శ్రీకాకుళం పట్టణంలో ట్రాఫిక్ లేకుండా చూసుకోవలసిన బాధ్యత అందరికీ ఉందన్నారు. అదనపు ఎస్పీ విఠల్ రావు మాట్లాడుతూ వీది వ్యారులకు నిర్ణయించిన స్థలంలో వ్యాపారాలు చేసుకోవా




లన్నారు.

కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి, ఎవరికి ఇబ్బందులు పెట్టకుండా ఉండాలని సూచించారు. మున్సిపాలిటీ ప్రాజెక్టు అధికారి జగన్ మోహన్ రావు మాట్లాడుతూ రెడ్ జోన్ లలో వ్యాపారాలు చేయవద్దని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిరు వ్యాపారులకు ఋణాలు అందజేస్తున్నారని ఈ ఋణాలుతో వ్యాపారాలు చేసుకుంటున్నారని తెలిపారు. అధికారులకు సహకరించాలని పేర్కొన్నారు. నగరానికి వెలుపల వ్యాపారాలు చేసుకొని నగరాన్ని నీటిగా ఉంచుకుందామని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వివరించారు. మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగం నుండి దేవ కుమార్ మాట్లాడుతూ ఎవరు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, వీధుల్లో వెళ్లే టప్పుడు ప్రమాదాలు జరగకూడదన్నారు. 3500 మంది చిరు వ్యాపారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు అందజేయడమైనదని చెప్పారు. మీరంతా బాధ్యత తో ఉండి ప్రజలకు అంతరాయం లేకుండా వ్యాపారం చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులు, మున్సిపాలిటీ వారి నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు. ఆర్ట్స్ కళాశాల రోడ్డు లో రోడ్డు పైనే వ్యాపారాలు చేస్తున్నారని తెలిపారు. ఫుట్ పాత్ లపై వ్యాపారాలు చేసుకుంటే రోడ్డు ఖాళీ అవుతుందని, మన శ్రీకాకుళం ను నీటిగా ఉంచుకొందామని వివరించారు. రహదారులు భవనాలు శాఖ ఎఇ మాట్లాడారు. ఎంవిఐ మురళీకృష్ణ మాట్లాడుతూ కొత్త వాహనాలు వస్తున్నాయి కాని పాత వాహనాలు అలాగే ఉంటున్నాయన్నారు. రోడ్లు ప్రక్కన షాపులు, మనుషులు నిలుచోవడం మంచిది కాదని వివరించారు.

# అంబికాబాగ్ రామాలయంలో 'నక్షత్ర వనం' కార్యక్రమం

## మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని 29వార్డ్ జగదాంబ జంక్షన్ దగ్గరలో శ్రీ కనకమహాలక్ష్మి దత్తత దేవాలయం అంబికా బాగ్ రామాలయం ( శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం) లో రాష్ట్ర దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు నగరంలోని అంబికాబాగ్ శ్రీరామాలయంలో మంగళవారం నక్షత్రవనం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై తన జన్మనక్షత్రానికి సంబంధించిన మొక్కలను నాటి ఈ నక్షత్ర వనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయ ఈవో ఎస్.జ్యోతి మాధవి, సింహచలం అప్పన్న ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఆలయ ఏఈవోలు పులి రాంబాబు, పి.రామారావులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం అభినంద నీయమన్నారు. భద్రచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం తరువాత అంతటి ప్రాధాన్యతగల రామాలయాన్ని విశాఖలో అభివృద్ధి చేయడం ప్రశంసనీయమన్నారు. జన్మ నక్షత్రాన్ని బట్టి భక్తులు పూజలు నిర్వహించు కునే నక్షత్ర వనంతో ప్రజల్లో మరింత భక్తిభావం పెరుగుతుందన్నారు. ఈవో జ్యోతి మాధవి మాట్లాడుతూ దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. భవిష్యత్లో నక్షత్ర వనాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు భక్తులను, దాతలను దీనిలో భాగస్వాములను చేస్తామన్నారు. అప్పన్న ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆ హ్వానితులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ నక్షత్రవనం వంటి కార్యక్రమాలతో భక్తుల్లో ఆధ్యాత్మిక భక్తి భావం పెరగడం, మానసిక ప్రశాంతంత చేకూరడం వంటి మెరుగైన ఫలితాలుంటాయన్నారు. ఇప్పటికే సింవాచలం దేవాలయంలో రాజగోపురం ఎదురుగా నక్షిత్రవనం ప్రారంభించామన్నారు. రానున్న దసరా, దీపావళి, కార్తీకమాసం పర్వదినాల్లో జమ్మి, మారేడు. నేరుడు, వేప, ఉసిరి, పనస వంటి మొక్కలకు పూజలు చె తీసుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఆలయ ఈవో మాధవి, ఏఈవో రాంబాబు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, స్టేట్ ఫారెస్ట్ డైరెక్టర్ 29వార్డ్ ప్రెసిడెంట్ పీతల వాసు, వైస్సార్సీపీ స్టేట్ యూత్ సెక్రెటరీ మాన్యాల శ్రీనివాస్, స్వచ్ఛ ఆంధ్రా డైరెక్టర్ & సౌత్ మహిళా ప్రెసిడెంట్ నీలాపు లక్ష్మి, 37వార్డ్ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, కోరాడ సురేష్, అడపా శివ, అరుగుల రాజకుమార్, పీతల తేజ, బొట్ట మల్లి, బొట్ట రాము, కోన శంకర్, రామరాజు, బొడ్డేటి కిషోర్, పలువురు దాతలు, భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ నేడు మహాధర్నా కార్యక్రమం

## బీజేపీ శ్రేణులు ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయండి : రవీంద్ర మేడపాటి



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో విశాఖ పట్నం పార్లమెంట్ జిల్లా అధ్య క్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విశాఖ ఆస్తులను తాకట్టు పెట్టి ఉచిత పథకాల పేరుతో పంపిణీ చేస్తున్న తీరును నిరసిస్తూ రేపు ఉదయం 10 గంటలకు జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద చేపట్ట బోయే మహా ధర్నాలో బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహా ధర్నాను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో బీజేపీ అనకాపల్లి పార్లమెంట్ జిల్లా ఇంఛార్జి ఎస్వీఎస్. ప్రకాష్ రెడ్డి, ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు కెఎన్పి చక్రవర్తి పాల్గొన్నారు.

# పాడి రైతులు, పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

## - చోడవరం పశు వైద్య సహాయ సంచాలకులు టి.చిన్ననాయుడు



కండిపల్లి లో పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్న పశు వైద్యులు

చోడవరం : సీజనల్ వ్యాధుల నుంచి ఆరోగ్యాన్ని సంరక్షించుకునేందుకు రైతులు తమ ప్రతి పశువుకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించుకోవాలని చోడవరం పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ టి.చిన్న నాయుడు అన్నారు. మండలంలోని కండిపల్లి గ్రామంలో గవరవరం పశువైద్యాధికారి టి ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజశేఖర్, గ్రామ పెద్దలు సేనాపతి సత్యారావు, మహేష్, పాల సంఘం అధ్యక్షులు, పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైసీపీ పార్టీ కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన సబ్బవరం వైస్ ఎంపీపీ సూర్య వెంకట ఝాన్సీ లక్ష్మీరాణి



సబ్బవరం : రాష్ట్ర వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు ను మంగళవారం ఉదయం సబ్బవరం మండలం ఆరిపాక ఎంపిటీసీ గా గెలుపొంది సబ్బవరం మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా నియ మితులైన దాడి సూర్య వెంకటఝాన్సీలక్ష్మి రాణి, రాము దంపతులు సీతమ్మధార లో గల వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి చొక్కాకుల వెంకటరావు ని శాలువతో సత్కరించి బుద్ధ ప్రతిమను బహుకరించారు. అలాగే అంతకాపల్లి ఎంపిటీసీ గా విజయం సాదించిన చొక్కాకుల గోవింద ను శాలువతో సత్కరించి సుందర మైన ప్రకృతి ప్రతిమను బహు కరించారు. ఈ సంద ర్భంగా చొక్కాకుల వెంకటరావు వైస్ ఎంపీపీ దంపతు లకు అబినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పిఏసిఎస్ డైరెక్టర్ బొడ్డేటి మహాలక్ష్మి నాయిడు, ఆరిపాక గ్రామ పంచాయతీ ఉప సర్పంచి శరగడం శ్రీనివాస్, శరగడం సురేష్, శరగడం రాము కాళ్ళ శ్రీనివాస్, ఆడారి వెంకీ, శరగడం నాగేశ్వరరావు, కాళ్ళ హరి తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న ఆలయంలో ఘనంగా శ్రీ కాంతా కృష్ణమాచార్య జయంతి వేడుకలు



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మి నృసింహ స్వామివారి ఆలయంలో శ్రీ ప్రధమాంధ్ర వచన సంకీర్తన కవితా చార్యుడు శ్రీ కాంతా కృష్ణమా చార్యల జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. శ్రీవరాహలక్ష్మి నృసింహస్వామి వారి పై కృష్ణమయ్య నాలుగు లక్షలకుపైగా వచన సంకీర్తనలతో సింహాద్రినాథుణ్ణి మెప్పిం చారు కృష్ణమయ్య తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నమయ్యకు స్ఫూర్తి నిచ్చారు. కృష్ణమయ్య జయంతి ఉత్సవాల్లో స్థానా చార్యులు, అర్చకులు వేద పండితులు టెంపుల్ ఏఈఓ రాఘవ కుమార్ పాల్గొన్నారు.

# బీజేపీ నెల్లూరు మత్స్యకార గర్జన జయప్రదం చేయండి



కంచరపాలెం : బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తారీఖున సాయంత్రం నాలుగు గంటలకు నెల్లూరు లో జరిగే రాష్ట్ర మత్స్యకార గర్జనకు మత్స్యకారులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని విశాఖపట్నం మత్స్యకార సెల్ విభాగం కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి పిలుపునిచ్చారు. విశాఖపట్నం బీజేపీ పార్టీ కార్యాలయం లో ఈ మేరకు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ మత్స్యకార గర్జనకు ముఖ్య అతిథిగా కేంద్ర మత్స్య శాఖ మంత్రి ఎల్ మురుగన్ హాజరుకానున్నారని పేర్కొన్నారు. మత్స్యకార గర్జనలో రాష్ట్రస్థాయిలో పలు మత్స్యకార సమస్యలపై ధ్వజమెత్తనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా మత్స్యకార హక్కులను కాలరాస్తున్న జీవో 217 పై నిరసన గళం ఎత్తనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రెస్ మీట్ లో పార్టీ రాష్ట్ర మత్స్యకార సెల్ సభ్యులు సూరాడ రాజు, బీజేపీ జిల్లా కార్యదర్శి శ్రీరంగం ధానేష్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ కదిరి రాము, పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ ఫోటో ఎగ్జిబిషన్



భీమునిపట్నం : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన ఉత్సవాలు సందర్భంగా సేవా సమర్పణ పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని భారతీయ జనతాపార్టీ జాతీయ స్థాయిలోఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం ఉదయం స్థానిక గాడు వీదిలో వున్న బిజెపి కార్యాలయం లోబిజెపి భీమిలి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు ఆధ్వ ర్యంలో మోడీ ఫొటో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి విశాఖ పార్లమెంటరీ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారం చేపట్టి అక్టోబర్ 7నాటికి 20ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. మోడీ ఈ 20 ఏళ్ళు లో 13ఏళ్ళు సి.ఎం గా,7ఏళ్ళు పి.ఎం గా పరిపాలన చేసారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి బిజెపి మూడవ వార్డు అధ్యక్షురాలు కంటుభుక్త సునీత, బిజెపి నాయకులు వాసుపల్లి శ్రీహరి,కోడూరు సంజీవరావు, పోలుబోతు సునీత, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో పశువైద్య కేంద్రం



పశువైద్య కేంద్రం

మాకవరపాలెం : మాకవరపాలెం మండలం రాచపల్లి పశు వైద్య కేంద్రం శిథిలావస్థకు చేరుకుంది. వర్షం పడితే స్లాబ్ లీకై లోపల ఉన్న మందులు అన్ని తడిచిపోతున్నాయి. పైనుంచి స్లాబ్ పెచ్చులు ఊడి పడుతున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు.

ఈ కేంద్రం ద్వారా చుట్టుపక్కల గ్రామాల పశువులకు వైద్య సేవలు అందుతున్నాయి.

శిథిలావస్థకు చేరిన కేంద్రంలో విధులు నిర్వహించేందుకు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. శిథిలావస్థకు చేరిన భవనం స్థానంలో కొత్త భవనం నిర్మించాలని పాడి రైతులు ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సామాగ్రి పంపిణీ....



కంచరపాలెం : జివియంసి 50వ వార్డు వైసీపీ కార్యాలయంలో అక్షయపాత్ర ఫౌండేషన్ సహకారంతో పారిశుధ్య కార్మికులకు, మలేరియా డిపార్ట్మెంట్ సిబ్బందికి నిత్యవసర వస్తువులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముక్య అతిథిగా హజరైన వార్డు కార్పొరేటర్ వావిల పల్లి ప్రసాద్ నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వావిల పల్లి మాట్లడుతూ 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అనే నినాదంతో అక్షయపాత్ర ఫౌండేషన్ వారు ప్రపంచ దేశాల్లో పేద ప్రజలకు నిత్యం అన్నదానాన్ని చేయడం జరుగుతుందని, అదేవిధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన 'జగనన్న గోరుముద్ద'' కార్యక్రమం కూడా ఈ సంస్థ సహకారంతో అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో బాగంగా వార్డులో నిరుపేదల తో కలిపి 300 మందికి అక్షయ పాత్ర ఫౌండేషన్ స్వామీజీ శ్యామ్ మాధవ్, ఇంచార్జ్ రామ్మోహన్, పర్యవేక్షణలో నిత్య వసర వస్తువులు పంపిణీ చేసినట్ల లు వావిలపల్లి తేలియజేశారు.

ఈ కార్యక్రమంలో....

వార్డు అధ్యక్షురాలు పప్పల సునీత, బగాది విజయ్, పైడి కృష్ణా రావు మాస్టర్, పొన్నాడ అప్పారావు మాస్టర్, సనపల వరదరాజు,పేడాడ సత్య నారాయణ, వేణు, శివరాం, రాంబాబు, నూక రాజు, సనపల వెంకటరమణ, లక్ష్మీకాంత్, జగన్నాథ్, మురళీధర్ ,మాలతీ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో చేపల పెంపకం మొదలైన అంశాలపై శిక్షణ

భీమునిపట్నం : భీమిలి మండలం కొత్తూరు గ్రామం లో ఉన్న మాత్యుపరిశోధన కేంద్రంలో సాగర్ మిత్ర మరియు గ్రామ ఫిష్ రీస్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ సమీకృత సాగునీరు మరియు వ్యవసాయ పరివర్తన పథకం లో భాగంగా ఎంపిక చేయబడిన చెరువులో చేపల పెంపకం అభివృద్ధి చేయు లక్ష్యంతో శారద వెలీ డెవలప్మెంట్ సమితి అన్ని రకాలుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని టీం లీడర్ నాయుడు అన్నారు ముఖ్య అతిథిగా పాల్గొన్న అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరావు మాట్లాడుతూ చెరువులో చేపల పెంపకం లాభ నష్టాలు మార్కెటింగ్ సదుపాయాలు మొదలైన అంశాలపై శిక్షణ ఇచ్చారు ఏపీడి అరుణ్ కుమార్ మాట్లాడుతూ చెరువులో ఐదు రకాల అయినటువంటి విభాగాలతో చేపల పెంపకం భూ గర్భజలాలు అగ్రికల్చర్ హార్టికల్చర్ పనిచేస్తూ చివరి ఆయు కట్టు వరకు నీరు అందించే చేపల పెంపకం ప్రత్యేకంగా పనిచేస్తుందని సంఘాలు బలోపేతం గురించి శిక్షణ ఇచ్చారు.ఎఫ్. డి. ఓ శ్రీదేవి మాట్లాడుతూ....

ఏపీ ఐఐఏ టి పి ప్రాజెక్ట్ లో ఉన్న చేపల పెంపకం వాటి యొక్క ఆదాయాలు నష్టాలు జబ్బులు నివారణ గురించి శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## నిత్యజీవితంలో భాగమైన టెక్నాలజీ

ఇప్పటి తరానికి- అంటే 2000 సంవత్సరం తర్వాత పుట్టినవాళ్లకు (పోస్ట్ మిలీనియం జనరేషన్‌కు) టెక్నాలజీ ప్రధాన సాధనం, ఆసక్తి. ఈ టెక్నాలజీ ఆధారిత పరికరాలతో పనిచేస్తుంటారు. ఆధునిక సౌకర్యాలు పొందుతుంటారు. ఇలా నిత్యజీవితంలో భాగమైన టెక్నాలజీతోనే వాళ్ల అనుబంధం పెనవేసుకుంటున్నది. ఏ ఫుడ్ ఏ హోటల్‌లో బాగుంటుందో ఆన్‌లైన్ రివ్యూలు చూసి తెప్పించుకుంటారు. ఎలాంటి బట్టలు కావాలన్నా, సినిమాలు చూడాలనుకున్నా, ప్రయాణాలు చేయాలనుకున్నా, డాక్టర్‌ను కలువాలనుకున్నా ప్రతిదానికీ ఆన్‌లైన్ మార్గమే పరిష్కారం. ఎలక్ట్రానిక్ టెక్నాలజీపైనే విస్తృతంగా ఆధారపడే 'ఇ- జనరేషన్' ఇది. మొబైల్ ఫోన్ ద్వారా కంఫర్ట్ జోన్‌ను ఏర్పరుచుకున్న తరం ఇతరత్రా కోల్పోతున్నదేమిటో అర్థం చేసుకోలేకపోతున్నది. యువతరంలో కొందరు ఊహాలోకంలో విహరిస్తూ, సినిమాలు, రకరకాల మీడియాల ప్రభావాలకు లోనవుతూ ప్రేమ, పెండ్లి పేరిట జీవితాలను గందరగోళానికి గురిచేసుకుంటున్నారు. కాలేజీ చదువులప్పుడే తప్పనిసరిగా ప్రేమించాలి, లేకుంటే జీవితం వ్యర్థం అనుకుంటున్నారు. కొంతకాలానికే ప్రేమ విఫలమయిందంటూ ప్రాణాలు తీసుకుంటున్నారు. మరికొందరు ఎదుటివారిపై ప్రతీకార చర్యలకు దిగుతున్నారు. కొన్నిసార్లు తమ ప్రేమను తల్లిదండ్రులు అంగీకరించడంలేదని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వార్తలు తరచూ మీడియాలో కనిపిస్తున్నాయి. తాజాగా.. పెద్దపల్లి జిల్లాలో ఓ యువకుడు తన ప్రియురాలు చనిపోయిందని ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లో తన ప్రేమను నిరాకరించిందంటూ ఓ ఇంటర్ అమ్మాయిని యువకుడు పొడిచి చంపాడు. మహబూబ్‌నగర్ జిల్లాలో తల్లిదండ్రులు తమ పెండ్లికి అంగీకరించడం లేదంటూ యువతీయువకుల జంట ఆత్మహత్యకు పాల్పడింది. ఇలా అర్ధాంతరంగా బతుకులను ముగించేస్తున్న ఘటనలు సమాజానికి ఆందోళనకరమైన పరిణామం. ఆధునిక శాస్త్ర సాంకేతికాభివృద్ధితో అద్భుత ప్రగతి సాధిస్తున్నట్టు ఒకవైపు భావిస్తుంటే, మరోవైపు మానవ జీవితంలో ఇలాంటి అపసవ్యతలు ఎందుకు సంభవిస్తున్నాయనేది విశ్లేషించుకోవాల్సిన అంశం.

ఈ తరానికి స్వతంత్రంగా ఉండాలనే కోరిక ఎక్కువగా ఉంటుంది. డామినేట్ చేస్తుంది. తమ కంఫర్ట్ జోన్‌కు ఇబ్బందికరమనుకుంటే ఎలాంటివారినైనా, ఎలాంటి పరిస్థితులనైనా ఎదిరించాలనుకుంటారు. తల్లిదండ్రులతో ఎక్కువగా కలిసి ఉండాలనే ఆలోచన ఉండదు. అలాగే బంధుమిత్రులు.. వాళ్లతో అనుబంధాల విషయంలోనూ భిన్నంగానే ప్రవర్తిస్తుంటారు. ఇలా ఒకవైపు ఏకపక్షంగా జీవించే లక్షణాలుండేవారికి, మరోవైపు కొన్ని సమస్యాత్మక పరిస్థితుల్లో దృఢంగా, ఆత్మవిశ్వాసంతో నిలదొక్కుకునే ట్కస్థైర్యం లోపించడం విచిత్రకరంగా అనిపిస్తుంది. వీటికి కారణాలను అన్వేషిస్తే- పెరుగుతున్న పోటీ, అవాస్తవిక జీవిత లక్ష్యాలు, ఒంటరితనానికి లోనుకావడం వంటి అంశాలని భావించవచ్చు. జీవన నైపుణ్యాలను తగినంతగా అలవరుచుకోలేనప్పుడు సమస్యలు వారిని భయపెడతాయి. ఇతరుల నుంచి సరయిన సహాయ సహకారాలు పొందకుండా రకరకాల ఆలోచనలతో నిర్ణయాలకు వస్తుంటారు. ఇప్పటి ఆధునికత ఆత్మనిబ్బరాన్ని కలిగించలేకపోతున్నది. 'ఇ- జనరేషన్'కు ఇంగితం లోపిస్తున్నది. దానిని సరిదిద్దాల్సి ఉన్నది. టీనేజ్, యువతీయువకులకు విపరీత ఆలోచనలు రావడానికి కారణాలను అనేక రకాలుగా విశ్లేషించుకోవచ్చు. పరిణతి లేకపోవడం, ఎమోషనల్‌గా తొం దరపడటం అనిపించినప్పటికీ వాటికీ పరిష్కారాలను పరిశీలించాలి. ఇంటిలో తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు, విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, స్నేహితులు, బయట ఇరుగుపొరుగు.. వీరందరితో అనుబంధాలు కూడా కీలక ప్రభావం చూపుతాయని గమనించాలి. అలా పెరిగేవారిలో తొందరపాటు ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవడం తక్కువ. పలు సందర్భాల్లో సమస్యలకు పరిష్కార మార్గాలను పరిశీలించే స్వభావం అలవడుతుంది. తీవ్ర నిర్ణయాలకు వచ్చేవారి లక్షణాలను గమనిస్తే- వాళ్ల ప్రవర్తనలో విపరీత ధోరణులుంటాయి. మాట్లాడటం, నిద్రపోవడం, తినడంలో తేడాలను గమనించాలి. ఇవన్నీ అయితే ఎక్కువగా ఉంటాయి లేదా అసలు ఉండవు. మానసికంగా కుంగుబాటులో ఉంటారు. ఏడుస్తుంటారు. బిగుసుకుపోతారు. చూపుల్లో, చేతల్లో అశాంతి కనిపిస్తుంది. స్తబ్ధుగా లేదా దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు కనిపిస్తారు.

## ఆరోగ్య కేంద్రం స్లాబ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ..



కంచరపాలెం : ఉత్తర నియోజక వర్గం జీవీఎంసీ 53 వ వార్డు పరిధి ఆర్ .అండ్.బి కూడలి వద్ద 80 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి . ఈమేరకు 3700 చదరపు అడుగుల విస్తీర్ణంలో చేపట్టిన స్లాబ్ నిర్మాణ పనులకు సంబంధించి వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ మంగళవారం శంకుస్థాపన చేసారు . నిర్మాణ పనులని జీవీఎంసీ జోన్ -5 ఎస్ .ఈ వేణుగోపాల్ , ఈ .ఈ శ్రీనివాసరావు , డి.ఈ శ్రీనివాస వర్మ , ఏ .ఈ అర్చన పర్యావేక్షించారు . కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఈదుల రామరావు ,జీవీఎంసీ వర్క ఇనస్పెక్టర్ శ్యామ్ , సచివాల సిబ్బంది పాల్గొన్నారు .

## అప్రెంటిస్షిప్ మేళాకు విశేష స్పందన

### - ఐటిఐ ప్రిన్సిపాల్ శ్రీకాంత్....



కంచరపాలెం : విశాఖ కంచరపాలెం వద్ద నున్న ఓల్డ్ ఐటిఐ కేంద్రంగా సోమవారం నిర్వహించిన జాతీయ స్థాయి అప్రెంటిస్షిప్ మేళాకు విశేష స్పందన లభించినట్లు ప్రిన్సిపాల్ జే . శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అప్రెంటిస్షిప్ మేళాకు సంబందించి జిల్లాలోని రైల్వే శాఖ డివిజన్ హిందుస్థాన్ షిప్ యార్డ్ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ తో పాటు 30 సంస్థలో ఎనిమిది వందల యాభై ఒకటి ఖాళీల భర్తీకి గాను సుమారు 1100 మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. అయితే ఎంపిక జాబితాను మూడు లేక నాలుగు రోజులలో ప్రిన్సిపల్ కార్యాలయంకు అందజేయ నున్నట్లు తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమానికి ఆర్ డి ఎస్ డి ఈ నుంచి డీజీ ఈ టి ప్రతినిధిగా శిక్షణ అదికారి వి.అప్పారావు హాజరయ్యారయ్యారని వెల్లడించారు.



తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం నియోజకవర్గం, మల్లం గ్రామంలో లో దివంగత మాజీ మంత్రి కొప్పన మోహనరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

## బాలికపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు ....




కంచరపాలెం : బాలిక ( 8 ) పై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వ్యక్తి పై కంచరపాలెం పోలీసు లు కేసు నమోదు చేసారు . ఈమేరకు కంచరపాలెం పరిధి లో ఇంటి ఆవరణలో ఆడుకుంటున్న బాలిక పట్ల అదే గ్రామంలో నివాసముంటున్న డి.వెంకటరావు ( 35 ) అసభ్యకరంగ ప్రవర్తించంతో బాలిక కుటుంబీకుల పిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసు లు అతడిని అదువులోకి తీసుకుని కేసు నమోదు చేసారు .వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ శ్రీ పాదరావు నేరుగా దర్యాప్తు చేపట్టారు .

# కవి సమయం

## కర్తవ్య పాలన

కర్తవ్యోన్ముఖులను గావించునది
ఋణమార్గంలో నడిపిస్తూ
గమ్యానికి చేర్చునది
అరిషడ్వర్గాలను లోబరుచుకొని
కోరికల గుర్రాలకు పగ్గాలు వేసి
శాంతి, అహింస, కరుణ, ప్రేమ
దైవిక గుణాలను అలవర్చునది
భక్తి కరదీపిక భగవద్గీత
ఇష్టదేవతా సాక్షాత్కార మొనరించునది
భక్తి, జ్ఞాన,యోగ మార్గములలో
జీవితానికి దివ్యత్వం ఒసంగునది
స్వస్వరూప సాక్షాత్కారం ప్రసాదించునది
సకల మానవాళికి కర్తవ్య పాలన దిశగా
నడిపించు దివ్య, పవిత్ర గ్రంథం భగవద్గీత

...కవితా రచన
సి.ప్రతాప్

# పంచాంగం

అమావాస్య సా.5.11; హస్త రా.1.13;
వ.ఉ.10.08ల 11.40.

బుధవారం
06-10-2021

**మేషం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం.మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవ సరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కార మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమిత పడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సా హకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యో గస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహిం చటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమి కుల అత్యుత్సాహం అనర్థా లకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంత మంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహా యం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారు లకు అన్నివిధాలా అను కూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొం టారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విష యాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావల సిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సా హకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం.



# లక్ష్మీదేవి స్వరూపమైన గోదాదేవి వృత్తాంతం!!

## సంకీర్తన

లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగంలో క్రీ.శ 776లో జన్మించినట్లు పురాణాలు చెపుతున్నాయి. ద్రవిడ భాషల్లో గోదాదేవికి కోదై, చూడిక్కొడుత్త నాచ్చియార్, ఆండాళ్, అనే నామాంతరములు గలవు. తెలుగు సాహిత్యంలో సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా ప్రఖ్యాతి వహించిన విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు రచించిన తెలుగు ప్రబంధం ఆముక్తమాల్యద గోదాదేవీ వైశిష్ట్యమునకు ప్రతీక. ఈ ప్రబంధానికి విష్ణుచిత్తీయం అనే మరోపేరున్న సంగతి తెలిసిందే.

ఇక గోదాదేవి జన్మ వృత్తాంత్తాన్ని ఓ సారి పరిశీలిస్తే.. శ్రీరంగంలో ఆషాఢ శుద్ధ చతుర్దశిన, పుబ్బ నక్షత్రంలో గోదాదేవి జన్మించింది. గోదాదేవి, శ్రీ విష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయస్సులో వచ్చిన తర్వాత లక్ష్మీస్వరూపమైన గోదాదేవి, తన శ్రీవారు అయిన రంగనాథుడినే తన పతిగా పొందాలనుకుంటుంది.

వైష్ణవుడైన విష్ణుచిత్తుడు రంగనాథ స్వామిని ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో కొలిచేవాడు. ఇందులో భాగంగా... ప్రతిరోజూ స్వామివారికి పూలమాలలను సుందరంగా అల్లుకుని అలంకరణకు తీసుకుని వెళ్లేవాడు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపిస్తుంది.

ఈ రహస్యం తెలుసుకున్న విష్ణుచిత్తుడు దుఃఖించి రంగనాథుడికి మాలాధారణ గావించరు. దీంతో స్వామి వారి మొహం చిన్నబోతుంది, దీనికంతటికీ తన కుమార్తె తప్పిదమే కారణమని విష్ణు చిత్తుడు బాధపడుతుంటే.. రంగ నాథుడు విష్ణుచిత్తునితో ఇక ప్రతిరోజూ తనకు గోదాదేవి ధరించిన మాలాధారనే కావాలని ఆదేశిస్తారు. రంగన్న ఆదేశం మేరకే విష్ణుచిత్తుడు నడుచుకుంటాడు. ంతలో శ్రీరంగనాథుడే తనకు భర్తగా రావాలని కోరుకుంటూ గోదాదేవి... తన తోటి బాలికలతో కలిసి తిరుప్పావై (తిరుప్పావు) వ్రతాచరణ చేస్తారు. ఈ వ్రతమహిమతో... లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగనాథుడి సతీమణి అవుతుంది. రంగనాథుడి ఆజ్ఞమేరకే గోదాదేవికి, రంగనాథస్వామికి విష్ణుచిత్తుడు దేవేరులకు భూలోకంలో వైభవంగా వివాహం జరిపించాడని పురాణాలు పేర్కొంటు న్నాయి. వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది. అదిచూసి విష్ణుచిత్తుడు దుఃఖితుడైతే మలయప్ప స్వామి జ్ఞానోపదేశం చేస్తాడు. దీంతో విష్ణుచిత్తుడు గోదాదేవి లక్ష్మీస్వరూపి అని, తన కుమార్తె అన్న మాయ నుంచి బయటపడతాడు. ఇకపోతే... గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై చాలా ప్రసిద్ధి చెందింది. దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజూ రోజుకొక్కటి చొప్పున ఓ పాశురం వైష్ణవ ఆలయాల్లో పఠించడం చేస్తారు. అందుచేత యువతులు ధనుర్మాసంలో 30 రోజుల పాటు గోదాదేవి వ్రతాచరణ చేస్తే తను మెచ్చిన, సుగుణుడైన భర్త లభిస్తాడని పురాణాలు చెబుతున్నాయి.

# మేనేజ్‌మెంట్‌లో విలీనంతో మెరుగైన ఉపాధి అవకాశాలు

**- కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు - వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి**

ఆంధ్రా యూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం హెచ్ఆర్ఎం విభాగాన్ని మేనేజ్‌మెంట్ విద్యలో విలీనం చేయడం తమకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని హెచ్ఆర్ఎం విభాగం విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. దీర్ఘ కాలంగా ఉన్న తమ డిమాండ్‌ను పరిశీలించి, మేనేజ్‌మెంట్ విభాగంలో విలీనం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణ మోహన్‌లను కలసి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వ విద్యాలయం ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయం ఫలితంగా తమకు ఉపాధి అవకాశాలు విస్తృతం అవుతాయన్నారు. కార్యక్రమంలో హెచ్ఆర్ ఎం ఆచార్యులు పి.అరుణ్ కుమార్, తెలుగు విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# గజపతినగరం గ్రామ సచివాలయంను సందర్శించిన జేసీ



గజపతినగరంలో నిర్మాణంలో ఉన్న సచివాలయాన్ని పరిశీలిస్తున్న జెసి వేణుగోపాల్ రెడ్డి

చోడవరం : మండలంలోని గజపతి నగరం గ్రామంలో నిర్మాణం లో ఉన్న గ్రామ సచివాలయాన్ని జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందిని, గ్రామ సర్పంచ్ మల్ల శ్రీనివాసరావును గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ తో పాటు, వైస్ ఎంపీపీ బుద్ధ గంగరాజు, విఆర్ఓ, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, వార్డ్ మెంబర్ ఆడారి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డేడ నాగ గంగాధర్ కి

# చోడవరం టీడీపీ మండల పార్టీ అధ్యక్ష పదవి

**- నాలుగవ సారి మండల పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవం**

**- పార్టీ బలోపేతం కు శక్తివంచన లేకుండా కృషి చేస్తా**



మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్‌ను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజు, టీడీపీ నాయకులు



టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చోడవరం మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్

చోడవరం : చోడవరం టిడిపి మండల పార్టీ అధ్యక్షుడిగా మండలంలోని రాయపు రాజుపేట బొడ్డేడ నాగ గంగాధర్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎ ఎస్ రాజు, నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు, ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ మల్లు నాయుడు, టిడిపి నాయకులు ఆధ్వర్యంలో గంగాధర్ ను నాలుగవ సారి మండల పార్టీ అధ్యక్షులు గా సోమవారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు కు గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు కనిశెట్టి మత్స్య రాజు, మాజీ ఎంపీపీ పెదబాబు , దొడ్డి కిషోర్, వేగి శ్రీను, చిన్నా, ముడుసు గోవిందా, జెట్టి మాణిక్యం, మాజీ వైస్ ఎంపీపీ నాని కుమార్, రాయపు రాజుపేట సర్పంచు బొడ్డేడ రాము నాయుడు, రామ అప్పారావు పార్టీ శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగిన వ్యక్తికి సకాలంలో వైద్య సహాయం అందించి రోగిని కాపాడిన అనీల్ నీరుకొండ వైద్య నిపుణులు



విశాఖసిటీ : అనిల్ నీరుకొండ వైద్యశాలలో 80 ఏళ్ళ వయస్సు గల అప్పలనాయుడు పురుగుల మందు త్రాగడం వల్ల త్వరితంగా అనీల్ నీరుకొండ అసుపత్రికి తరలించారు. అప్పటికే ఊపిరి తిత్తులలో సీఓపీడీ అనే వ్యాధితో బాధపడుతుండడంతో పరిస్థితి విషమించింది. సకాలంలో డాక్టర్లు స్పంధించి నోటి ద్వారా ట్యూబు వేసి కృత్రిమ శ్వాస అందించారు. ఊపిరి తిత్తుల వైద్య నిపుణులు డా. భార్గవ్ ప్రసాద్, డా.బాధుషా బృంధం, ఐసీయు వైద్య నిపుణులు డా. బాలాజీ కలిసి కీలక సమయంలో అవసరమైన వైద్య సహాయం అందించి రోగిని బ్రతికించారు అనీల్ నీరుకొండ ఆసుపత్రి ఎమర్జన్సీ కేర్, వైద్య బృంధం, నర్సింగ్ కేర్ ఉన్నత ట్రీట్మెంట్, సేవ అందించి రోగి పరిస్థితిని మెరుగుపరిచి డిశ్చార్జి చేశారు.



# రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలి

**- అర్హులైన వారందరికీ ఫించన్లు, రేషన్ కార్డుల పునరుద్ధరణ చేయాలి - బీజేపీ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పీవీన్ మాధవ్ డిమాండ్**



పాడేరు : మన్యంలో అర్హులైన వారందరికీ ఫించన్లు, రేషన్ కార్డుల పునరుద్ధరణ చెయ్యాలని ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ బీజేపీ ప్రాధాన కార్యదర్శి పీవీన్ మాధవ్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలో గల స్థానిక ఐటిడిఎ కార్యాలయం ఎదుట బీజేపీ అరకు పార్లమెంటు జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు అధ్యక్షతన వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ మహా ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేఖా విధానాలను ధ్వజమెత్తారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడి ప్రభుత్వం గిరిజనుల వైద్య సేవలకు మెడికల్ కళాశాల మంజూరు చేసిందని, గిరిజన ప్రాంతంలో రహదారులు అనుసంధానం చేస్తూనే గిరిజన ప్రాంతంలో జాతీయ రహదారి నిర్మాణ పనులను ప్రారంభించారన్నారు. గిరిజనులు వ్యవసాయ ఉత్పత్తులు రవాణా సదుపాయాలు కల్పించే విధంగా రహదారులు నిర్మాణం చేపట్టడం జరిగిందని, మారుమూల ప్రాంతాల్లో రహదారి నిర్మాణం ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. రాష్టంలో నిరంకుశ పాలన సాగుతోందని, పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు రద్దు చేసిందన్నారు. ,ఎస్సి ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టాయని, గిరిజనులకు ఉపాధి అవకాశాలు లేకుండా 2 ఏళ్లుగా ఎస్సి ఎస్టీ ల రుణాలను మంజూరు చేయలేదని ఆయన ఆరోపించారు,రాష్ట్రంలో గిరిజన దళిత మహిళలుకు రక్షణ లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారి పించన్లు, రేషన్ కార్డులు తొలగిస్తే, ప్రజల పక్షాన బిజెపి పార్టీ పోరాటం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కూడా కృష్ణారావు,ఆరకు పార్లమెంట్ జిల్లా ఇంచార్జి పరుసరామరాజు,రాష్ట్ర కార్యదర్శి మఠం శాంతకుమారి, జోనల్ ఇంచార్జి గిరిజన మోర్చా కురుసా రాజారావు, ఎస్సి మోర్చా బీజేపీ కోనసీమ జోనల్ ఇంచార్జి పెనుమాక రవికుమార్ ధర్నా లో వైసీపీ విధానాలు ని ఖండించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యధర్సులు సల్లా రామకృష్ణ, కె రాఘవేంద్రరావు, లు,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సత్యవతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వంతాల దేవదాసు ,యువ మోర్చా రాష్ట్ర కార్యావర్గ సభ్యుడు మినుముల పాత్రుడు, నందోలి ఉమామహేష్,అన్ని మండలాల బీజేపీ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, క్రియాశీలక కార్యకర్తలు హాజరయ్యారు. అధిక సంఖ్యలో భాదితులు పాల్గొన్నారు.

## 2వ వార్డులో 160 నూతన పెన్షన్లు మంజూరు



భీమునిపట్నం : జివియంసి 2వ వార్డు పరిధిలో గల సంగివలస ,వలందపేట గ్రామాల్లో కొత్తగా మంజూరు అయిన పెన్షన్లు 2వ ఇంఛార్జి శిల్లా సరళ రాణి ,కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేసారు అనంతరం వార్డు నాయకులు మాట్లాడుతూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకోడంజరిగింది. ఈ నెలలో 2వ వార్డులో కొత్తగా 160 పెన్షన్ లు మంజూరు అయ్యాయని, ఇంకా అర్హత కలిగి ఉన్నవారూ ఎవ్వరైనా వాలంటీర్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్ రావు చొరవతో 2వ వార్డులో 3కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలు చెప్పట్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిల్లా వంశీ రెడ్డి,పీతల వెంకటప్పరావు, చిల్ల సూరి నారాయణ ,నమ్మి లక్ష్మణ్, విలియం కెరీ ,మేడ సూరి బాబు, సచివాలయ సిబ్బంది ,వార్డు వాలంటీర్స్ పాల్గొన్నారు.

## మహిళా సాధికారితే లక్ష్యం : గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ గిరిబాబు

గొలుగొండ : మహిళల ఆర్థికాభివృద్దే ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు అన్నారు. వైయస్సార్ ఆసరా పథకంపై మంగళవారం చీడిగుమ్మల గ్రామంలో వైయస్సార్ ఆసరా వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో మహిళలుతో ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడితూ ఎన్నికల నాటికి ఉన్న రుణాలను డ్వాక్రా మహిళలకు చెల్లిస్తామని జగనన్న హామీ ఇచ్చారని. ఇప్పుడు ఆ మాట ప్రకారం రెండు విడత వైయస్సార్ ఆసరా ఈ నెల 7 తేదీ వేయనున్నారని తెలియజేశారు. మహిళల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. మహిళలకు పీఅండ్‌జీ, హెచ్‌యూఎల్ లాంటి మల్టీనేషనల్ కంపెనీల ద్వారా చేయూత అందిస్తామన్నారు. పసి పిల్లల నుంచి అవ్వల వరకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నా మని, తల్లి, బిడ్డలకు పౌష్టికాహారం అందించేలా వైయస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్, ఆరేళ్ల పిల్లల నుంచి ఇంటర్ విద్యార్థుల చదువుల కోసం అమ్మఒడి అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపిటిసి మరయు వెలుగు సిబ్బంది, వైసిపి నాయకులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కరోనాపై అప్రమత్తంగా ఉన్నాం : హెచ్ఎం సరస్వతి

అనంతగిరి : అనంతగిరి మండలం లంగుపర్తి పంచాయతీ కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కరోనా కట్టడికి ముందస్తుగాచర్యలుతీసుకుంటున్నామని ,దానిలోని భాగంగా పిల్లలు కి ప్రతివారం స్థానిక పీ హెచ్ సి సిబ్బంది సహకారంతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం, ప్రతిరోజూ శానిటేషన్, సోషల్ డిస్టన్స్, మరియు ప్రతి క్లాస్ రూంలో బెంచ్ కి ఇద్దరు పిల్లలు ని కూర్చునేటట్లు మరియు పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచడం జరుగుతుంది అని పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు శ్రీమతి డి. స్వరూప రాణి తెలిపారు. పాఠశాల సిబ్బంది ఇందుకు ఎంతగానో కృషి చేస్తున్నారు అని చెప్పారు. కరోనా కట్టడికి సహకారాన్ని అందిస్తున్నపాఠశాల సిబ్బంది వార్డెన్ సిహెచ్. వరప్రసాద్, మరియు టీచర్స్ యల్ బి ప్రసాద్, జి.లక్ష్మి, కె.బాబురావు, జి.గాసి, మరియు సిఆర్‌టి లు విద్యార్థులు తరుపున ధన్యవాదాలు తెలిపారు.



# ఎఫ్ 2 లఘు చిత్రం పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ



విశాఖపట్నం : విషయాన్ని స్పష్టంగా చెప్పడంలో లఘు చిత్రాలు ముఖ్య భూమిక పోషిస్తున్నాయని విశాఖపట్నం లోక్ సభ సభ్యులు ఎం.వి.వి.సత్య నారాయణ అన్నారు. లఘు చిత్రాల ద్వారా నేటి యువత సమాజానికి ఎన్నో విషయాలను తెలియ జేస్తోందని పేర్కొన్నారు.

బాదంగీర్ సాయి సారధ్యంలో రచయిత, దర్శకుడు ఎల్లాజీ రూపొందించిన ఎఫ్.2 లఘు చిత్రం పోస్టర్‌ను ఎం.పి. సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో సృజనాత్మ కతో నేటి యువత తీస్తున్న లఘు చిత్రాలు సమాజానికి చక్కటి సందేశాన్ని ఇస్తున్నాయని చెప్పారు. పెద్ద చిత్రాలకు ధీటుగా లఘు చిత్రాలు పోటీ పడుతున్నాయని ఆయన కితాబు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎఫ్.2 బృందాన్ని ఎం.పి. అభినందించారు. ఎన్.డి. సూర్య దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కుమార్ రాజ, ఎన్.ఎన్.ఆర్. ఉమ నటించారు. సహాయ దర్శకునిగా ఎం.పవన్ కుమార్ వ్యవహరించారు. మాటలు ఎల్లాజీ, నిర్వహణ బాదంగీర్ సాయి.

# గవరవరం లో శారదానది ఉధ్ధృతికి కొట్టుకుపోయిన తాత్కాలిక వంతెన

## - మూడు మండలాల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

చోడవరం:- మండలంలోని గవరవరం గ్రామంలో శారదానది ఉధ్ధృతికి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంతెన సోమవారం అర్ధరాత్రి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయింది. గత ఆరేళ్ల క్రితం గవరవరం వంతెన కూలిపోవడంతో, కొత్త వంతెన నిర్మాణం పూర్తయ్యేంత వరకు వాహనాల రాకపోకలకు తాత్కాలిక వంతెనను ఏర్పాటు చేశారు.

అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నీటి ఉధృతి పెరిగి తాత్కాలిక వంతెన కొట్టుకు పోయింది.

దీంతో చోడవరం, దేవరాపల్లి, కే కోటపాడు మండలాలలో ప్రజల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వం కల్పించుకొని నూతన వంతెన నిర్మాణం వేగవంతం చేసి ప్రారంభించాలని పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



వరదనీటి ఉధ్ధృతికి కొట్టుకుపోయిన గవరవరం శారదా నది పై వేసిన తాత్కాలిక వంతెన

# ముఖ్యమంత్రి సహాయ నిధి ని సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే గణేష్

## పదవి కంటే పేద వారికి సాయం చేసే అవకాశం రావడమే మేలన్న చీటీల రాము



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : పదవిలో ఉన్నా లేకపోయినా పేదవారికి సహాయం చేసే అవకాశం రావడం గొప్పగా ఉందని పదో వార్డు వైఎస్ఆర్ సీపీ నాయకులు వార్డు వైసీపీ ఇన్ చార్జ్ చీటీల రాము పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే గణేష్ తో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ఆశీస్సులు, ఎమ్మెల్యే గణేష్ ఆశీస్సులు ఉంటే తనకు చాలా అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసి వాటిని సద్వినియోగం చేసుకోవాలని నర్సీ పట్నం శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర గణేష్ అన్నారు . అంగర సూర్యకాంతం కు 65000/- అదేవిదంగా..

కేసనకుర్తి సూర్య నారాయణ 1.50000/- ఆప రేషన్ కు ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు.

ఈ కార్య క్రమంలో భయపురెడ్డి పాలెం నుండి వార్డు కౌన్సిలర్ చినబాబు మరియు చీటీలు రాము 10 వార్డ్ ఇంచార్జి పలువురు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ ఆసరా... మహిళలకు జీరో వడ్డీ రుణాలు



విశాఖపట్నం : 75 సం॥లలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళలు కళ్ళల్లో ఆనందం కోసం పని చేయలేకపోయారు కాని మన ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి ఆ పని సాకారం చేసేందుకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మనస్ఫూర్తిగా ఇంటి ఇంటి కి సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొప్ప సంక్షేమ పథకం వైయస్ఆర్ ఆసరా 0 వడ్డీ కే రుణాలు, ఇంటి వద్ద కే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చేశారు,. ఇచ్చిన మాట ప్రకారం ఎంత మంది విమర్శలు చేసిన గ్రామ స్వరాజ్యం లో భాగంగా గ్రామ సచివాలయం లో ప్రత్యేక ప్రభుత్వ సేవలు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ ఆసరా, జగన్ అన్న చేయూత, జగన్ అన్న తోడు, వాహన మిత్ర, జగన్ అన్న విద్యా దీవెన, అమ్మ ఒడి ఇలా సంక్షేమ పథకాలు అన్ని సకాలంలో అందుతున్నాయ లేదా అని అడిగి మరీ తెలుసుకున్నారు.

అన్ని సదుపాయాలు కల్పించేందుకు చర్యలుతీసుకుంటున్నా మనీ అన్ని వర్గాల వారికి హ్యూమనటి తొ స్వార్థం లేకుండా అందరికి సమాన హక్కులు కల్పించాలని సమాజానికి సమాన పరిపాలన అందిస్తున్నరని మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతి మహిళ కు అన్నయ్య లా అండ గా వుంటాను అని ఈ విధంగా పారదర్శకంగా పరిపాలన 75 సం॥ల ప్రజా స్వామ్యం లో ఎప్పుడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుభిక్ష సంక్షేమ పరిపాలనా కొనసాగిస్తున్నారు అని చెప్పారు మన కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు. ప్రజలు అందరూ కూడా చాల ఆనందంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో 35 వ వార్డు ఆర్పీలు, డ్వాక్రా సంఘాల మహిళలు వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాట నిలుపుకుంటున్న సీఎం జగన్

## సర్పంచ్ కూండ్రపు విమలనాయుడు



అచ్యుతాపురం : ఇచ్చిన మాట ప్రకారం వై ఎస్ ఆర్ ఆసరాతో సీఎం జగన్ మోహన్ రెడ్డి మహిళలను ఆదుకుంటున్నారని సర్పంచ్ కూండ్రపు విమలనాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో సర్పంచ్ కూండ్రపు విమల నాయుడు ఆద్వర్యంలో రెండో విడత రుణమాఫీ సందర్భంగా డ్వాక్రా మహిళలు సీఎం జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ద్వారపురెడ్డి వెంకటలక్ష్మి బాబ్జి, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### నేడు పలు ప్రాంతాల్లో

# విద్యుత్ కు అంతరాయం

## పరవాడ సెక్షన్ ఎఇ శేషసాయి వెల్లడి



పరవాడ : నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంత రాయం ఏర్పడుతుంది అని అనకాపల్లి డి2 ఎఇ పరవాడ సెక్షన్ ఎఇ శేషసాయి మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. నేడు 33కెవిఎ నూతనంగా విధ్యుత్ పోల్స్ వెయుటకోరకు విధ్యుత్ సరపరాను ఉదయం 9గంటలు నుండి సాయంత్రం 5గంటల వరకు వాడ చీపురుపల్లి, నాయుడుపాలెం, ముత్యాలమ్మ పాలెం, తిక్కవానిపాలెం, దోసూరు తదితర గ్రామాల్లో విద్యుత్ సరపరా నిలిపివేస్తామానీ అన్నారు. కావున వినియోగదారులు అందరూ గమనించాలాని ఈ సందర్భంగా పరవాడ సెక్షన్ ఎఇ శేషసాయి కోరారు.

# యూపీ స్కూల్‌ను సందర్శించిన 79వవార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనువాస్



పరవాడ : జివిఎంసి 79 వ వార్డు దేశపాత్రునిపాలెం పరిధి సాయి నగర్ కాలనీలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మంగళవారం యూపీ స్కూల్ ను సందర్శించి స్కూల్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం రుచి చూసి, సరి చేయాలని సూచించారు. భోజనం మెనూప్రకారం అమలు చేయాలాని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు అభినందనలు



భీమునిపట్నం : తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష్ రావు మరియు విశాఖ పట్నం జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏ .వి .వి . సూర్య ప్రతాప్ ఆదేశాలు మేరకు భీమిలి మున్సిపాలిటీ నందు. జోన్ 3 పరిధి లోని కాపులుప్పాడ చిలుకూరి ఫంక్షన్ హాల్. లో భీమిలి మరియు మధుర వాడ సబ్ డివిజన్ పరిదిలో గులాబ్ తుఫాను సమయములో సేవలందించిన విద్యుత్ ఉద్యోగులు ను మరియు పొరుగు సేవల ఉద్యోగులను ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో జోన్ 3. ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సింహాచలం నాయుడు, భీమిలి డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు, మధుర వాడ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ .కిరణ్ కుమార్ మరియు డివిజన్ ఆఫీసు సిబ్బంది, భీమిలి, మధురవాడ సబ్ డివిజన్ సిబ్బంది మరియు ఎలక్ట్రిసిటీ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యాపారస్తులకు గొడుగులు వితరణ



అనంతగిరి:మండలంలోని కాశీపట్నం పంచాయతీ కేంద్రంలో వీది వ్యాపారస్తులకు ముత్తూట్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ చేశారు. విశాఖ ముఖద్వారం అయిన కాశీపట్నంలో చిరు వ్యాపారులు ఇబ్బందిని గ్రహించి వారి వ్యాపారానికి ఎంతోకొంత ఉపయోగ కరంగా వుంటుందనే భావనతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని రీజనల్ మేనేజర్ సూర్యఫణి అన్నారు.స్థానిక సర్పంచ్ జనపరెడ్డి లక్ష్మీ,ఎంపిటిసి మూతిబోయిన సన్యాసిరావు చేతులమీదుగా వ్యాపారులకు గొడుగులుఅందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక విఆర్వో మానవతి, కార్యదర్శి అప్పలస్వామి ముత్తూట్ సీఎస్ ఆర్ మేనేజర్ పాలేపు కిరణ్,ఎస్ కోట బ్రాంచ్ మేనేజర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పైలా కుటుంబాన్ని విమర్శించే స్థాయి బండారుకు లేదు

## బండారుకు పైలా స్ట్రాంగ్ వార్నింగ్





పరవాడ : పరవాడ మాజీ శాసనసభ్యులు పైల అప్పలనాయుడు (నాయుడుబాబు) కుటుంబాన్ని విమర్శించే స్థాయి మాజీ మంత్రి బండారు కుటుంబానికి లేదుఅన్నారు. మాజీ మంత్రి బండారు తనయుడు బండారు అప్పలనాయుడు మండల వైకాపా నాయకులపై చేసిన వ్యక్తిగత విమర్శలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్రకమిటీ సభ్యులు పైలా శ్రీనివాసరావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.పరవాడ మండల కేంద్రంలో గల స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో పైల శ్రీనివాస్ మాట్లాడుతూ గత రెండు నెలలగా మా కుటుంభంపైన,మా పార్టీ నాయకులపైన,మా ఎమ్మెల్యే అదీప్ రాజ్ పైన ఒక కుసంస్కారి,రాజకీయ,కనీసం వార్డు మెంబరు స్థాయి కూడా లేని బండారు అప్పలనాయుడు అనే రాజకీయ అసమర్ధుడు అవాకులు, చెవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు.

మనిషిలో విచక్షణా జ్ఞానం కోల్పోయినప్పుడే ఇలాంటి అభద్దపు మాటలు మాట్లాడతారని, పుచ్చకాయల దొంగ అంటే బుజాలు తడుము కుంటాన్నావని అన్నారు.మా తండ్రి ,మా తల్లి,నా భార్య గురించి మాట్లాడుతున్నావు.రాజకీయాలలో సంస్కారవంతమైన, విధానపరమైన విమర్శలు ఉండాలి గాని కుటుంభాలు,వ్యక్తులు గురించి కాదు అన్నారు.అలాంటి కు సంస్కారాన్ని మా తల్లి తండ్రులు మాకు నేర్పలేదని ఈ సందర్భంగా శ్రీనివాస్ అన్నారు.లక్ష్మీ ఎన్టీఆర్ ,శ్రీమంతుడు అంటూ సినిమా డైలాగులు చెప్తున్నావ్ ,శ్రీమంతుడు సినిమాను తలపించే రీతిలో నీ ఇంటి దగ్గర ఉన్న మామిడితోటలో జరిగిన కార్యకలాపాలు మాకు తెలియవు అనుకున్నావా,నువ్వొక వెన్నెలపాలెం డేరాబాబావి,నీ తండ్రి ఒక ఎన్ డి తివారి అంటూ ఎద్దేవా చేసారు.నన్ను బండబాబు అంటున్నావు కాని నీ దిగజారుడు రాజకీయాలవలననీ చేష్టలతో గ్రామంలో తెలుగుదేశం ఓడిపోవడానికి,తద్వారా నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీకి గుదిబండలా మారావని విమర్శించారు.నువ్వు ప్రెస్ మీట్ లో మాట్లాడాలంటే ఒక పెగ్గేసి రావాలి,కాని నా ఇంట్లో హేంగర్ కున్న షర్టు వేసుకొస్తే చాలు.నువ్వు నన్ను బట్టలూడదీసి నిలబెడతావా,జెర్రిపోతులపాలెంలో దళిత మహిళను వివస్త్రను చేసి బట్టలూడదీసిన సంఘటనను ఈ నియోజకవర్గప్రజలు ఇంకా మరిచిపోలేదని గుర్తుచేసారు.పైల శ్రీనుకు సెంటు భూమి లేదు అన్నావ్ నిజమే రాజకీయాలలో ఉండి అవినీతి సంపాదన లేని కుటుంభం మాది అని,నీ తండ్రి 2014 అఫిడవిట్ లో నీ పేరున సెంటు భూమిలేదని చూపించారని,2019 లో నీ పేరున మూడు కార్లు ,5 కోట్ల ఎలా వచ్చింది అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లను,ఫార్మా కంపెనీవాళ్లను బెదిరించి పచ్చికూరవానిపాలెం గెస్ట్ హౌస్ లో సూట్ కేసులు తెచ్చుకున్నది మీరు కాదా అని ప్రశ్నించారు.,చెరువులో మట్టిని,ఖనిజాలను,బొగ్గు లారీల ద్వారా సంపాదించింది అంతా అవినీతి సంపాదన కాదా,అవినీతి అంతా నువ్వు చేసి మమ్ములను అవినీతిపరులుగా చిత్రీకరిస్తే ఎలా అని .ఇకనైనా నీ పద్దతి మార్చుకో రాజకీయాలలో హుందాగా ఉండే విమర్శలు చెయ్యి,మండల అభివృద్ధికి కలిసిరా అంతేగాని మా పైన, మా కుటుంభంపైన,మా నాయకులపైన వ్యక్తిగత విమర్శలు చేసి నోటికి వచ్చినట్లు మాట్లాడితే మీ తాలూకా చరిత్ర,మీ కుటుంభం చరిత్ర అంతా చెప్పగల కెపాసిటీ, దమ్ము,ధైర్యం నాకుందని,ఈ సారి ప్రెస్ మీట్ లలో కాకుండా భహిరంగ మీటింగుల్లో కూడా చెప్పాల్సివస్తుందని ఈ సందర్భంగా బండారు అప్పలనాయుడుపై పైలా శ్రీనివాసరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.మండల వైకాపా నాయకులుపై చేసిన విమర్శిలుకు పరవాడ జడ్పిటిసి పియస్ రాజు కౌంటర్ ఇచ్చారు.

ఎంపిటిసిగా ఓడిపోయిన తరువాత తాణాం గ్రామంలో తిరిగిన సంగతి నిజంకాదాఅని ప్రశ్నించారు. వైసీపీ నాయకులుపై తప్పుడు విమర్శిలుచేస్తే చూస్తూసహించబోవు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బంధం నాగేశ్వరావు ,వైసిపి జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్కరామునాయుడు,పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాతముత్యాలు, గొర్లివానిపాలెం సర్పంచ్ గొర్లిగోపి అమ్మలు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నలఅప్పారావు, నాయుడుపాలెం సర్పంచ్ వరలక్ష్మి సీతారామయ్య,భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజశేఖర్ ,పెందుర్తి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పైల జూనియర్ అప్పలనాయుడు ,అర్ ఇసియస్ మాజీ చైర్మన్ చల్లా కనకారావు, ముత్యాలమ్మపాలెం ఎంపిటీసి అర్జిల్లిరవిదేవి, పరవాడ ఉపసర్పంచ్ బండారురామారావు, వెన్నలపాలెం ఉపసర్పంచ్ వెన్నలసన్యాశిరావు, రావాడ మాజీ ఎంపిటిసి కావలి రాజు, రెడ్డిశ్రీనువాసురావుతథితర్లు పాల్గొన్నారు.

# అప్పన్న అన్నప్రసాదానికి 1లక్ష విరాళం



సింహాచలం : శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారి నిత్యన్న దాన పథకానికి విశాఖపట్నం వేపగుంట అప్పన్నపాలెంకు చెందిన కేవీఆర్వీ లక్ష్మీ, కృష్ణారావు దంపతులు లక్షా నూట పద హారు రూపాయలు రూ.1,00,116 విరాళమిచ్చారు. తమ పెళ్లిరోజైన ఫిబ్రవరి 24వ తేదీన స్వామివారి సన్నిధిలో అన్నదానం చేయాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తిలో సుదీర్ఘకాలం పనిచేసిన తాము రిటైరయ్యామని స్వామివారి దయవల్ల చల్లగా ఉన్నామని లక్ష్మీ, కృష్ణారావు దంపతులు తెలిపారు.

# బాలికలకు స్వేచ్ఛ

## -వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన ముఖ్యమంత్రి జగన్

## - బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతే లక్ష్యం - విద్యార్థునులు చదువుకు దూరం కాకూడదని

## -10 లక్షల మంది బాలికలకు లబ్ధి -7 నుంచి 12 తరగతి విద్యార్థునులకు నాప్‌కిన్స్



మధురవాడ : బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతే లక్ష్యంగా 32 కోట్లతో 'స్వేచ్ఛ' కార్యక్రమాన్ని ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంగళవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వర్చువల్‌గా ప్రారంభించారు. కార్యక్రమాన్ని మధురవాడ చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ మల్లికార్జున రావు, అరకు ఎంపీ మాధవి ఇతర అధికారులతో కలిసి రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి అవంతి పాల్గొని వీక్షించారు. బాలికలకు ఉచితంగా శానిటరీ నాప్కిన్స్ అందించడమే 'స్వేచ్ఛ' స్కీమ్ ఉద్దేశ్యమన్నారు. బాలిక ఎదుగుతున్న దశ నుంచి స్కూల్ లో ప్రతి మహిళ అధ్యాపకురాలు పిల్లలకు అవగాహన కల్పించాలనీ, ఈ 'స్వేచ్ఛ' స్కీమ్ కోసం ప్రతి స్కూల్ లో ఒక మహిళ అధ్యాపకురాలును నోడల్ అధికారిని గా నియమిస్తున్నమని జగన్ తెలిపారు. అలాగే దిశ యాప్ పైన దిశ చట్టం పైన ప్రతి బాలికకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వేచ్ఛ కార్యక్రమం ద్వారా దాదాపుగా 10 లక్షల మందికిపైగా బాలికలకు నాణ్యమైన బ్రాండెండ్ నాప్‌కిన్స్‌ను ప్రతి రొండు నెలలకొకసారి ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. నెలకు 10 చొప్పున ఏడాదికి 120 శానిటరీ నాప్‌కిన్స్‌ను ఉచితంగా పంపిణీ చేస్తున్నమని సెలవులు ఉంటే.. ముందుగానే అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వినియోగించిన శానిటరీ నాప్‌కిన్స్‌ను పర్యావరణానికి హాని కలగకుండా ఎలా డిస్పోజ్ చేయాలన్న విషయాలమీద కూడా బాలికలకు మహిళ అధ్యాపకురాలు అవగాహన కల్పిస్తారనీ పేర్కొన్నారు. ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేస్తుంటే మెచ్చు కోవల్సింది పోయి కొంత మంది హేళన చేస్తున్నారనీ, దాని ఫలితం కూడా వాళ్ళు అనుభవిస్తరనీ మండిపడ్డారు. అనంతరం పాఠశాలలో విద్యార్థునులతో కలిసి భోజనం చేస్తూనే రోజు వారి మెనూ పై ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మల్లికార్జున రావు, జాయింట్ కలెక్టర్ అరుణబాబు, జిల్లా పరిషత్ చైర్మన్ సుబద్ర, వి ఎం అర్ డి ఎ చైర్మన్ అక్రమాని విజయ నిర్మల, భీమిలి వైసీపీ ఇంచార్జ్ మూత్తుంశెట్టి మహేష్, జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, నగరాల కార్పొరేషన్ చైర్మన్ పిళ్ళా సుజాత సత్యన్నారాయణ, పోతిన హనుమంతరావు, పోతిన శ్రీనివాస్ రావు, పోతిన ఎల్లాజీ, పోతిన ప్రసాద్, స్కూల్ కమిటీ చైర్ పర్సన్ మీనా, పిళ్ళా సూరిబాబు, లోహిత్ మంచు, పాటశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పాడేరు డిపో వారు 15 మంది ట్రైబల్ యువతకు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ శిక్షణ నిమిత్తం మంగళవారం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాల కృష్ణ రోణంకి జెండా ఊపి శిక్షణా బస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెవీ వెహికల్స్ డ్రైవింగ్ లో మెళుకువలు నేర్చుకోవాలని ఆయన తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణీకుల ను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా వారి గమ్యం చేర్చడానికి దోహదపడాలని ఆయన శిక్షణకు హాజరైన యువతకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఆర్. సీతారామ్ నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ గిరిజనులతో సమావేశమైన జనసేన పార్టీ జన సైనికులు మాజీ ఎంపీటీసీ, సాయిబాబా దూరియా



అనంతగిరి : మన్యం ప్రాంతమైన అనంతగిరి మండలం బొర్రా జంక్షన్ ఆటో యూనియన్ తో జనసేన పార్టీ జన సైనికుడు మాజీ ఎంపిటిసి సాయిబాబా , దురియా ఆధ్వర్యంలో మంగళ వారం సమావేశమై జనసేన పార్టీ విధి విధా నాలు గురించి, పార్టీ సిద్ధాంతాలు గురించి వారితో తెలియపరచడం జరిగింది, అనంతరం సాయిబాబా మాట్లాడుతూ...

రాష్ట్రంలో వైయస్సార్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ రాష్ట్రం అభివృద్ధి లేక శూన్యం గా మారిందని రానున్న రోజుల్లో రాష్ట్రం అభివృద్ధి లేక ఆర్థికంగా దిగజారిపోయే ప్రమాదం లో ఉందని, రాష్ట్రంలో జనసేన పార్టీ మార్పు కు నాంది పలుకుతుందని, రాష్ట్ర ప్రజా శ్రేయస్సు కోసం నిత్యం పోరాడుతున్న జనసేన పార్టీ నాయకులకు రాష్ట్ర ప్రభుత్వం భయ భ్రాంతులకు గురిచేస్తుందని మనమందరం ఎదురొడ్డి, ఈ దాష్టీక పాలనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించే సమయం ఆసన్నమయిందని, రానున్న రోజుల్లో జనసేన పార్టీ ఎప్పుడు మీ మద్దతు ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో జనసైనికులు, ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు,



విశాఖ శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారు హైదరాబాద్ పర్యటనలో భాగంగా స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామిని కలిసి ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



హైదరాబాద్‌లో స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారిని కలిసి ఆశీస్సులు అందుకున్న టీటీడీ బోర్డు మెంబర్ రాములు



శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి లో కొలువై ఉన్న జిల్లాల ఆరాధ్య దేవత శ్రీ కొత్తమ్మతల్లి అమ్మవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డా.సనపల రవీంద్ర భరత్. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో జెడిఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత అంపోలు జగదీష్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గా ఎల్లాజి

### - నర్సీపట్నం లో విలేకరుల యూనియన్లు లో నాలుగు స్తంభాలాట

### - మార్పు కోసం ముందడుగు అనే పేరు బాగుందంటూ ఆర్డిఓ గోవిందరావు ప్రశంసలు





విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : మార్పు కోసం ముందడుగు అనే పేరుతో నర్సీపట్నంలో లో నాల్గవ యూనియన్ గా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎల్లాజీని అందరూ ఎన్నుకోవడం ఆనందదాయకంగా ఉందని నర్సీపట్నం ఆర్డీవో గోవిందరావు అన్నారు. మంగళవారం స్థానిక డాక్టర్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం మొదటి సభ సక్సెస్ అయింది. సభలో జిల్లా అధ్యక్షుడిగా ఎల్లాజీ తో పాటు కార్యవర్గ సభ్యులు అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో మాట్లాడుతూ మార్పు కోసం ముందడుగు అనే టైటిల్ బావుందన్నారు. దీంతో పాటు సమాజ శ్రేయస్సు కోసం సొంత నిధిని సమకూర్చి సేవ చేయాలనుకోవడం అభినందించదగిన విషయం అన్నారు. పట్టణ సీఐ స్వామి నాయుడు, రూరల్ సీఐ శ్రీనివాసరావు, విశాఖ డైరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ తదితరులు ప్రసంగించారు. వీరిని అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు, సేవ చేయడంలో త్యాగమూర్తి మదర్ తెరిసా లకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.అసోషయేసన్ సమావేశానికి జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) మరియు ఫెడరేషన్ యూనియన్ నాయకులు కూడా హాజరు కావడంతో నర్సీపట్నంలో ఈ మూడు యూనియన్లు భవిష్యత్తులో కలిసి కార్యక్రమాలు చేసే అవకాశం ఉందని అధికారులు గుర్తించారు.

## జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకంపై ప్రచారం

### గొలుగొండ తహశీల్దార్ వెంకటేశ్వరరావు



గొలుగొండ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకంపై విస్తఅతంగా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని గొలుగొండ మండల తహశీల్దార్ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ ఉద్యోగులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో 1983 నుంచి 2015 వరకు ప్రభుత్వం నుంచి హౌసింగ్ ఇళ్లు పొందిన లబ్దిదారులకు స్థానిక సచివాలయాల్లోనే రిజిస్ట్రే షన్లు చేయిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ చేసిన ఇంటికి అనేక ఉపయోగాలు ఉండడమే కాకుండా లబ్ధిదారుడికి పూర్తి హక్కు ఉంటుందని చెప్పారు. ఈ ప్రక్రియ డిసెంబర్ నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక్క వాయిదాతోనే గృహ పట్టా ఇస్తామని తెలిపారు. గతంలో ఇంటి నిర్మాణం కోసం తీసు కున్న ఒక వాయిదా 10000 రూపాయలు చెల్లించినట్లు అయితే రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డేవిడ్‌రాజు, హౌసింగ్ జెఈ నాయుడు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రదర్శన

కొయ్యూరు : కొయ్యూరు మండలం బాలారం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ క్యాజువల్ వేకేన్సీ ఎలక్షన్స్ నిమిత్తం విస్తరణ అధికారి పిఆర్ అండ్ఆర్ డిఎస్. బాలదొర ఆధ్వర్యంలో బాలారం గ్రామ పంచాయతీకి చెందిన 1147 మంది ఓటర్ల తో కూడిన బాలారం గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు రవికుమార్, దీనకుమారి, మండల వైసిపి పార్టీ ప్రెసిడెంట్ జల్లి బాబులు, బాలారం ఎంపిటిసి శెట్టి రాంబాబు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విశాఖ శారదాపీఠంలో రేపటి (7వ తేదీ) నుంచి దసరా వేడుకలు

**- రోజుకో అవతారంలో రాజశ్యామల అలంకరణ**

**- ఉత్సవాల్లో అమ్మవారి నిజరూపాన్ని వీక్షించే అవకాశం**



పెందుర్తి : దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు విశాఖ శ్రీ శారదాపీఠం ముస్తాబైంది. పీఠాధిపతులు స్వరూపానం దేంద్ర సరస్వతీ మహాస్వామి పర్యవేక్షణ లో ఏర్పాట్లు పూర్తయ్యాయి.

ఉత్సవాల్లో పీఠం ఆధిష్ఠాన దేవత శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారు రోజుకో అవతారంలో విశేష అలంకరణతో దర్శనమిస్తుంది. 7వ తేదీన ప్రారంభమయ్యే శరన్నవరాత్రి మహోత్స వాలు 15వ తేదీ వరకు కొనసాగుతాయి. పీఠాధిపతుల చేతులమీదుగా సాగే అభిషేక సేవలో శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి నిజరూప దర్శనం ఉంటుంది. ఈ ఉత్సవాల సమయంలో మాత్రమే అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని దర్శించే అవకాశం ఉంటుంది. సకల జనావళికి భోగ భాగ్యాలు సిద్ధించాలని, లోక కళ్యాణం జరగాలని సంకల్పిస్తూ విశాఖ శ్రీ శారదాపీఠం శ్రీమత్ దేవీ భాగవత పారాయణం చేపడుతోంది. నవరాత్రుల సమయంలో ఈ పారాయణ వింటే పుణ్యఫలం దక్కుతుందని భక్తుల విశ్వాసం. ఈ ఉత్సవాలలో భాగంగా శ్రీ చక్రానికి నవావరణ అర్చన నిర్వహిస్తారు. ఈ అర్చన నిర్విరామంగా ఐదు గంటల పాటు సాగుతుంది.

శంకరాచార్య సాంప్రదాయ పీఠాల్లో మాత్రమే నిర్వహించే నవావరణ అర్చనకు విశేష ప్రాధాన్యత ఉంది. నవరాత్రి వేడుకల్లో రాజశ్యామల అమ్మవారు బాలాత్రిపుర సుందరి, మహేశ్వరి, వైష్ణవి, అన్నపూర్ణ, లలితాత్రిపుర సుందరి, మహా సరస్వతి, మహాలక్ష్మి, మహిషాసుర మర్దని, విజయ దుర్గ అవతారాల్లో భక్తులను అనుగ్రహిస్తారని విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానం దేంద్ర సరస్వతీ స్వామి తెలిపారు. ప్రతిరోజు అమ్మవారిని స్తుతిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు.




# వ్యవసాయ ఆధారిత స్టార్టప్‌లపై గీతం దృష్టి

### వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ




సాగర్‌నగర్ : వ్యవసాయ ఆధారిత స్టార్టప్‌లపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం దృష్టి సారించనున్నదని దీనికి గాను సెంట్రల్ ఆగ్రో ఫారెస్ట్రీ రీసెర్చి (సిఎఆర్ఐ) ఇనిస్టిట్యూట్ ద్వారా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడానికి ఆసక్తితో ఉన్నామని గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం మరియు సిఎఆర్ఐ సంయుక్తంగా నిర్వహించిన ఆగ్రో ఫారెస్ట్రీ కార్యక్రమంలలో మంగళవారం వైస్ ఛాన్సలర్ ప్రసంగించారు. వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణల ద్వారా రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగు పరచడానికి పరిశోధకుల మధ్య సహకారం అవసరమన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాల ద్వారా సమీపంలోని గ్రామాలకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాలను రైతులకు అందించడానికి ఆసక్తితో ఉన్నామని తెలిపారు. సిఎఆర్ఐ డైరక్టర్ డాక్టర్ అరుణాచలం మాట్లాడుతూ దేశంలోని ప్రముఖ ఐఐటిలతో కలిసి తాము పనిచేస్తున్నామని ముఖ్యంగా పర్యావరణ హిత నానో ఫెర్టిలైజర్‌ల అభివృద్ధిపై కృషి జరుగుతోందన్నారు. తాము అభివృద్ధి చేసే వ్యవసాయ ఆవిష్కరణలను దేశంలోని అన్ని ప్రాంతాల రైతులకు చేరడానికి గీతం వంటి విద్యాలయాల సహకారం అవసరమని తెలిపారు. దీనిపై త్వరలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటామన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు మాట్లాడుతూ పర్యావరణ శాస్త్రం, బయోటెక్నాలజీ, బయోఇన్‌ఫర్‌మేటిక్స్, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ వంటి కోర్సుల నిర్వహణతో పాటు ఆయా విభాగాలలో విస్తృత పరిశోధనలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలి

**- కుటుంబ సమేతంగా కొత్తమ్మతల్లి కి మొక్కులు తీర్చుకున్న కింజరాపు కుటుంబీకులు**



టెక్కలి : అమ్మవారి దయ తో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలని శ్రీకాకుళం జిల్లా ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి కొత్తపేట కొత్తమ్మతల్లి కి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఎంపీ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ మా ఇంటి దైవం, ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కొత్తపేట లో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ కొత్తమ్మతల్లి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజల నిర్వహించడం జరిగింది. శ్రీకాకుళం మరియు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం, రైతన్నల పంటల కొరకు వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, టెక్కలి నియోజకవర్గ ముఖ్యనాయుకులు కూడా పాల్గొన్నారు.

# 11వ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల ఓవరాల్ ఛాంపియన్ విశాఖ



విశాఖపట్నం : ఇటీవల జరిగిన 11వ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో 63 పాయింట్ల తో విశాఖ జట్టు ప్రధమ స్థానాన్ని కైవసం చేసుకుంది , 36 పాయింట్లతో విజయనగరం జట్టు ద్వితీయ స్థానం లో నిలిచింది. 24 పాయింట్ల తో శ్రీకాకుళం జట్టు తృతీయ స్థానం లో నిలిచింది . విజేతలు లిసొత్ ఇండియా వాడొకై కరాటే అసోసియేషన్ చైర్మన్ సినిమా హీరో సుమన్ , మరియు వైస్ చైర్మన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పేడాడ రమణి కుమారి చేతుల మీదుగా ట్రోఫీ లను విజేతలకు అందించారని కరాటే సంఘం అధ్యక్షులు చిగురుపల్లి సతీష్ కుమార్ తెలియ జేశారు.




## 12శాతం వడ్డీతో ఉపాధి హామీ పథకం బిల్లులు చెల్లించాలి : హైకోర్టు

అమరావతి: ఉపాధిహామీ పథకం బిల్లుల చెల్లింపుపై ఏపీ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మొత్తం 1,013 పిటిషన్లపై విచారణ చేపట్టిన ధర్మాసనం మంగళవారం తీర్పు వెల్లడించింది. నాలుగు వారాల్లో పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 20శాతం తగ్గించి చెల్లిస్తామన్న ప్రభుత్వ జీవోను ధర్మాసనం కొట్టివేసింది. బకాయిలను ఏడాదికి 12శాతం వడ్డీతో సహా చెల్లించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఉత్తర్వులు అమలు చేయకుంటే కోర్టు ధిక్కరణ చర్యలకు వెనుకాడబోమని హైకోర్టు తెలిపింది. 20శాతం మేర బిల్లుల తగ్గింపు సర్క్యులర్లను కొట్టివేస్తున్నట్టు ధర్మాసనం ప్రకటించింది.

# కళింగ బిడ్డ జడ్పీ చైర్పర్సన్ విజయమ్మకు ఘన స్వాగతం పలకండి

- పార్టీలకతీతంగా కళింగ కులం తరపున ప్రతి ఒక్కరూ హాజరు కావాలి
- జిల్లా ముఖద్వారం పైడి భీమవరం నుండి ఇచ్ఛాపురం వరకు భారీగా స్వాగత ఏర్పాట్లు
- రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్

శ్రీకాకుళం : జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా నూతనంగా నియమితులైన కళింగ ముద్దుబిడ్డ పిరియ విజయమ్మకు భారీగా స్వాగత ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీకాకుళం లోని హోటల్ గ్రాండ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాళింగ బిడ్డ పిరియా విజయమ్మ. ఇచ్చాపురం మాజీ శాసన సభ్యులు వైస్సార్సీపీ ఇంచార్జి పిరియా సాయిరాజ్ భార్య. జడ్పీ చైర్మన్ గా శ్రీకాకుళం జిల్లాలోని రాష్ట్ర జాతీయ రహదారి గుండా భారీ స్వాగత ర్యాలీ.అందుకు గాను భారీగా స్వాగత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. జిల్లా వైస్సార్ పార్టీ తరపు.. కాళింగ కుల సంఘం తరపున భారీ సంఖ్యలో జిల్లా ప్రజలు స్వాగతం పలకాలి అని ఆయన కోరారు. పెద్దలు శాసన సభాపతి తమ్మినేని సీతారాం.. ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్..మంత్రి సిదిరి అప్పల రాజు, ఎం.ఎల్.సి.దువ్వాడ శ్రీనివాస్. కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారాని అన్నారు.వీరితో పాటు ఇతర పెద్దలు అందరూ ఈ మహోత్తర కార్యక్రమంలో పాల్గొంటారని సాదర అభిమాన ఆత్మీయ స్వాగతం..జిల్లా ప్రజలు అంతా తెలియ చేయాలని కోరారు. జడ్పీ ఛైర్పర్సన్ గా పిరియా విజయమ్మ.. శ్రీకాకుళం జిల్లా పైడి భీమవరం నుంచి ఇచ్ఛాపురం వరము ఆహ్వాన ర్యాలీ.. అనంతరం ఇచ్ఛాపురం నుంచి భారీ బైక్ బహిరంగ ర్యాలీ.



**సమయం....**

**ఉదయం 8 గంటలకు విశాఖపట్నం నుంచి బయలు దేరుతారు.**

**9 కందివలస గెడ్డ ,పైడి భీమవరం, 9.30 చిలకపాలెం, 9.45 వైస్సార్ విగ్రహం 7 రోడ్ల కూడలి.., 10.30 నరసన్నపేట, 11.00 గం. టెక్కలి, 12.00 గం. పలాస, 1.30 గం కొర్లాం 4.00 ఇచ్ఛాపురం, బైక్ ర్యాలీ..**

ఇచ్చాపురం వైస్సార్ పాదయాత్ర చేసి పూర్తి చేసిన స్థలంలో.. ఆత్మీయ అభిమాన సభ ఉంటుంది అని తెలియచేశారు.ఈ మీడియా సమావేశంలో కళింగ పెద్ద లు హనుమంతు కృష్ణా రావు,మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలి...

**- ఉక్కు నిర్వాసితులకు న్యాయం చేయాలి**

**- ముఖ్యమంత్రి జగన్ కు గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి వినతి**



గాజువాక : పోరాటాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీ కరణ జరగకుండా చూడాలని, ఉక్కు కార్మికులకు, నిర్వాసితులకు న్యాయం చేయాలని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ కు వినతి పత్రం అందజేశారు. మంగళవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, కుమారులు తిప్పల వంశీ రెడ్డి, తిప్పల దేవన్ రెడ్డి, మనవడు యువ హీరో బేవన్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసారు.

ఈ సందర్భంగా సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి గాజువాక నియోజకవర్గం లోని ప్రధాన సమస్యలను తీసుకువెళ్లారు. ముఖ్యంగా స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణ కాకుండా ఆపమని,భూమిని కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని,హౌస్ కమిటీ సమస్య,గంగవరం గ్రామ తరలింపు, తాజా పరిస్థితులపై చర్చించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి తెలిపారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com